జాతీయ తెలుగు దినపత్రిక

NIZAMABAD EDITION

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నిజామాబాద్ | శుక్రవారం 23 అక్టోబర్ 2026 | సంపుటి : 16 | సంచిక : 207 | పేజీలు : 8 | వెల : 1/-

RNI No. TELTEL/2010/35558

శ్రీ ప్లవాభవ నామ సంవత్సరం ఆషాఢ మాసం గ్రీష్మ ఋతువు దక్షిణాయణం సూర్యోదయం: 5.42 । సూర్యాస్తమయం: 6.22 చంద్రోదయం: 4.57 । చంద్రాస్తమయం: 5.20 తిథి: బహుళ చతుర్దశి రా. 1.37 వరకు, తదుపరి అమావాస్య నక్షత్రం: పుష్యమి సా. 10.20 వరకు, తదుపరి ఆశ్లేష యోగం: సిద్ధి రా. 8.18 వరకు, తదుపరి వృతీపాత కరణం: భద్ర మ. 2.45 వరకు, తదుపరి శకుని రా. 1.37 వరకు, తదుపరి

Published from NIZAMABAD, WARANGAL, RANGAREDDY, KAMMAM, NALAGONDA | http://www.prajajyothinews.com | Mail: prajajyothidaily@gmail.com

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా ఉన్న స్టాఫ్ రిపోర్టర్, విలేకరుల ఇంక్రిమెంట్లు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967



రోడ్డు లేదు.. బడి లేదు..

ఇందల్‌వాయి మండలంలో ఓ కళాశాల విద్యార్థి ఇటీవల ఆత్మహత్యా యత్నం చేయగా.. హైవే వరకు ద్విచక్రవాహనంపై తీసుకెళ్లాల్సి వచ్చింది. రోడ్డు గుంతలమయంగా ఉండటంతో విద్యాలయానికి అంబులెన్స్ రాలేకపోయింది. ఇలా చాలాచోట్ల.. పేద, మధ్య తరగతి పిల్లలు విద్యనభ్యసించే ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలకు సరైన రహదారి నేటికీ దిక్కులేదు. అధ్వానంగా ఉన్న మట్టి దారులతో విద్యార్థులు, ఉపాధ్యాయుల రాకపోకలకు ఇబ్బందులు తప్పడం లేదు. కొన్నిచోట్ల నిధులు మంజూరై ఏళ్లు గడుస్తున్నా పనులు కొలిక్కిరావడం లేదు. ఉన్నతాధికారులు స్పందించి కష్టాలకు చరమాంకం పలికించాలని విద్యార్థులు, ఉపాధ్యాయులు కోరుతున్నారు. పదేళ్ల క్రితం నూతన మండలంగా ఏర్పాటైన ఇందల్‌వాయికి గిరిజన బాలికల గురుకులం, కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాన్ని మంజూరు చేశారు. తిర్మన్‌పల్లిలో పది ఎకరాల్లో పక్కా భవనాలు నిర్మించారు. కానీ, 1,000 మంది చదివే విద్యాలయానికి 1.1 కి.మీ. దూరం మేర రోడ్డు నిర్మించలేకపోతున్నారు. 2022-23లోనే ఎఫ్‌డీఆర్ నిధులు రూ.23 లక్షలు మంజూరు చేశారు. కంకర పరిచిన తర్వాత.. ఏడాదిగా మిగతా పనులు వదిలేశారు. దీంతో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. బీటీ వేస్తేనే సమస్య తీరుతుంది. ఈ చిత్రంలో కనిపిస్తున్న మట్టిరోడ్డు.. ఇందల్‌వాయి మండలంలోని ఏకలవ్య ఆదర్శ గురుకుల పాఠశాల, కళాశాలకు వెళ్లుంది. ఐదేళ్లుగా మండల కేంద్రం నుంచి 9 కి.మీ దూరంలోనున్న అద్దె భవనంలో విద్యాలయాన్ని కొనసాగిస్తున్నారు. మాక్లూర్ తండా వరకు 44వ జాతీయ రహదారి ఉంది. కానీ, ఇక్కడి తండా నుంచి పాఠశాలకు రోడ్డు లేదు

కాళేశ్వరం ప్రాజెక్టుతో కల్వకుంట్ల కుటుంబమే లబ్ధి పొందింది

పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అర్వింద్

నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 22 (ప్రజాజ్యోతి) : కాళేశ్వరం ప్రాజెక్టుతో కల్వకుంట్ల కుటుంబమే లబ్ధి పొందిందని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అర్వింద్ అన్నారు. లక్షల ఎకరాల మాగాణి అంటూ రైతులకు ఆశలు కల్పించి తెలంగాణను లక్ష కోట్ల ఖజానాగా మార్చుకుని కేసీఆర్, తన కుటుంబం జేబులో వేసుకున్నారని ఎంపీ అర్వింద్ ఆరోపించారు. గురువారం జిల్లా కేంద్రంలోని బీజేపీ పార్టీ కార్యాలయంలో ఏ ర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంపీ అర్వింద్ మాట్లాడుతూ కేంద్ర జలశక్తి మంత్రి పార్లమెంట్ లో సుమారు రూ.లక్ష కోట్లు నీటిపాలయ్యాయని చెప్పిన విషయాన్ని ప్రస్తావించారు. ఒక ప్రభుత్వం నిర్మాణంలో అవకతవకలకు పాల్పడితే మరో ప్రభుత్వం లోపాలను సరిదిద్దడంలో నిర్లక్ష్యం వహించిందని ఆరోపించారు.



పండుగ సాయన్న ధైర్య సాహసాలు అందరికీ స్ఫూర్తిదాయకం

జయంతి వేడుకలో ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, కలెక్టర్ ఇలా త్రిపాఠి



నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 22 (ప్రజాజ్యోతి) : అణగారిన, బడుగు బలహీన వర్గాల వారి కోసం పండుగ సాయన్న కనబరచిన ధైర్య సాహసాలు, చూపిన తెగువ అందరికీ స్ఫూర్తిదాయకం అని రాష్ట్ర శాసన మండలి సభ్యులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. పండుగ సాయన్న 174వ జయంతిని ప్రభుత్వ ఆదేశాల మేరకు వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గురువారం నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ప్రధాన సమావేశ మందిరంలో అధికారికంగా నిర్వహించారు.

టీ.జీ.పీ.ఎస్.సీ పరీక్షా కేంద్రంలో ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్



నిమిషం ఆలస్యమైనా లోనికి అనుమతి ఉండదని స్పష్టీకరణ

నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 22 (ప్రజాజ్యోతి) : తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆధ్వర్యంలో ఈ నెల 24, 26వ తేదీలలో కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ (సీ.బీ.టీ) విధానంలో పరీక్షలు జరుగనున్న నేపథ్యంలో కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం సాయంత్రం పరీక్షా కేంద్రాన్ని సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. కాలుష్య నియంత్రణ మండలిలో ఖాళీగా ఉన్న అసిస్టెంట్ సైంటిస్టు (అనలిస్ట్), అసిస్టెంట్ ఎన్విరాన్మెంటల్ ఇంజినీర్ పోస్టుల భర్తీ కోసం టీజీపీఎస్సీ ద్వారా ఈ నెల 24, 26 తేదీలలో జిల్లాలోని అర్సపల్లిలో గల ఏ.వీ ఎంటర్ ప్రైజెస్ సెంటర్ లో పరీక్షలు

ముప్కాల్‌లో ఘనంగా కొమురం భీమ్ జయంతి వేడుకలు



ముప్కాల్, ప్రజాజోతి అక్టోబర్ 22 ముప్కాల్ మండల కేంద్రంలో కొమురం భీమ్ జయంతి సందర్భంగా ఆదివాసీ నాయకపోడు సంఘం ఆధ్వర్యంలో కొమురం భీమ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కొమురం భీమ్ పోరాట స్ఫూర్తిని యువత ఆదర్శంగా తీసుకోవాలని, ఆయన ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆదివాసీల హక్కుల సాధన కోసం కొమురం భీమ్ చేసిన పోరాటాన్ని స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో ముప్కాల్ మండల అధ్యక్షుడు కంచు శ్రావణ్ కుమార్ సంఘం అధ్యక్షుడు కంచు గంగాధర్, సతీష్,అక్షయ్, గంగాధర్, విజయ్, కార్తీక్, మనోజ్‌తో పాటు ఆదివాసి సంఘ సభ్యులు పాల్గొన్నారు.

కమలాపూర్ జిల్లా పరిషత్ హై స్కూల్ ఇన్చార్జి ప్రధానోపాధ్యాయుడు సస్పెండ్



డిచ్ పల్లి , ప్రజా జ్యోతి డిచ్ పల్లి మండలం కమలాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలులో నిర్లక్ష్యం వహించినట్లు వచ్చిన ఆరోపణల నేపథ్యంలో అ పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయుడు అమర్ సింగ్ను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఉత్తర్వులు జారీ చేశారు.2026 సెప్టెంబర్ 15 నుంచి 22వ తేదీ వరకు విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించడంలో నిర్లక్ష్యం జరిగినట్లు పలు వార్తా పత్రికల్లో ప్రచురితమైన కథనాలతో పాటు సంబంధిత అధికారులకు అందిన ఫిర్యాదులపై స్పందించిన కలెక్టర్, ఈ ఉదంతంపై విచారణ జరిపించారు. ఈ సందర్భంగా మద్యాహ్న భోజనం అమలులో అలసత్వం చోటుచేసుకున్నట్లు వెల్లడి కాగా, విచారణ నివేదిక ఆధారంగా, ఇతర అంశాలను పరిగణలోకి తీసుకుని ఇంచార్జి హెచ్.ఎం అమర్ సింగ్ ను సస్పెండ్ చేస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.

కొమరం భీమ్ విగ్రహానికి పూలమాలలు వేసి జెండా ఆవిష్కరణ



ముప్కాల్, ప్రజాజోతి అక్టోబర్ 22 ముప్కాల్ మండలంలోని నాగంపేట్ గ్రామంలో కొమురం భీమ్ జయంతి సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివాసీ నాయకపోడు సంఘం ఆధ్వర్యంలో కొమురం భీమ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దాసరి గంగాధర్, పంచాయతీ కార్యదర్శి కవిత, గ్రామ లైన్‌మెన్, ఎఫ్ఏ గంగాధర్, వార్డు సభ్యుడు బోండ్ల రవి, గ్రామ సహకార సంఘం అధ్యక్షుడు నల్ల వినయ్, ఆదివాసీ నాయకపోడు సంఘం అధ్యక్షుడు అశ్లీ రాజు పాల్గొన్నారు. అలాగే నాయకపోడు సంఘం సభ్యులు, యువకులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కొమురం భీమ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొమురం భీమ్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని, ఆయన పోరాట పటిమను యువత ఆదర్శంగా తీసుకోవాలని పలువురు పేర్కొన్నారు.

కానిస్టేబుల్ ప్రమోద్ భార్యకు ప్రభుత్వ ఉద్యోగం



నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 22 (ప్రజాజ్యోతి) : 2025 సంవత్సరంలో విధి నిర్వహణలో అమరుడైన పోలీస్ కానిస్టేబుల్ ఎంపల్లి ప్రమోద్ కుమార్ కుటుంబానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగం కల్పించింది. గురువారం ప్రమోద్ సతీమణికి నియామక ఉత్తర్వుల కాపీని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ సాయి చైతన్య అందజేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమరవీరుల కుటుంబాలను ఆదుకునే చర్యల్లో భాగంగా అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రమోద్ కుమార్ కుటుంబ సభ్యులకు (ప్రణిత) కు ప్రభుత్వ ఉద్యోగ నియామక ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా అమరుడైన ప్రమోద్ కుమార్ చేసిన సేవలను స్మరించుకుంటూ పోలీస్ శాఖ విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగాలను ఎప్పటికీ మరువదని పేర్కొన్నారు. అమరవీరుల కుటుంబాలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని వారి సంక్షేమం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని తెలిపారు. దేశం, ప్రజల భద్రత కోసం తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విధులు నిర్వహించిన పోలీస్ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని పేర్కొన్నారు.

కమలాపూర్ హైస్కూల్ ఇన్‌చార్జి హెచ్.ఎంపై సస్పెన్షన్ వేటు

మధ్యాహ్న భోజనం అమలులో నిర్లక్ష్యం

నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 22 (ప్రజాజ్యోతి) : నిజామాబాద్ జిల్లా డిచ్‌పల్లి మండలం కమలాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలులో నిర్లక్ష్యం వహించినట్లు వచ్చిన ఆరోపణల నేపథ్యంలో అ పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు అమర్ సింగ్‌ను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఉత్తర్వులు జారీ చేశారు. 2026 సెప్టెంబర్ 15 నుంచి 22వ తేదీ వరకు విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించడంలో నిర్లక్ష్యం జరిగినట్లు పలు పత్రికల్లో ప్రచురితమైన కథనాలతో పాటు సంబంధిత అధికారులకు అందిన ఫిర్యాదులపై స్పందించిన కలెక్టర్, ఈ ఉదంతంపై విచారణ జరిపించారు. ఈ సందర్భంగా మద్యాహ్న భోజనం అమలులో అలసత్వం చోటుచేసుకున్నట్లు వెల్లడి కాగా, విచారణ నివేదిక ఆధారంగా, ఇతర అంశాలను పరిగణలోకి తీసుకుని ఇంచార్జి హెచ్.ఎం అమర్ సింగ్ ను సస్పెండ్ చేస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. విద్యార్థులకు అందాల్సిన సంక్షేమ పథకాలు, ప్రయోజనాల అమలులో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, విధి నిర్వహణలో నిర్లక్ష్యాన్ని ఎంతమాత్రం ఉపేక్షించబోమని ఈ సందర్భంగా కలెక్టర్ ఇలా త్రిపాఠి స్పష్టం చేశారు.

భవన నిర్మాణ కార్మికుల సంఘం ఆధ్వర్యంలో దసరా అలయ్ బలయ్



నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 22 (ప్రజాజ్యోతి) : తెలంగాణ భవన నిర్మాణ కార్మికుల సంఘం ఆధ్వర్యంలో దసరా పండుగను పురస్కరించుకుని అలయ్ బలై కార్యక్రమాన్నిజిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 14 రంగాలకు చెందిన కార్మిక సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు హాజరై ఒకరికొకరు దసరా శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పెంచాల వేణు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం తన వంతుగా నిరంతరం పోరాటం చేస్తానని తెలిపారు. కార్మికుల హక్కుల పరిరక్షణకు, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మేస్త్రి సంఘం అధ్యక్షులు కల్లెడ గంగాధర్, కార్యదర్శి రామాంజనేయులు, కోశాధికారి అరీఫ్ పాల్గొన్నారు. అనంతరం నూతనంగా ఏర్పాటు చేసిన గోవా కట్టుట సంఘం కార్యవర్గాన్ని నియమించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులుగా తమ్మల చిలకయ్య (శీను), ఉపాధ్యక్షులుగా గుడుమల భాను, కోశాధికారిగా పిల్లి తిరుమల్లయ్య, కార్యదర్శిగా పిల్లి రాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రీషియన్ సంఘం అధ్యక్షులు రమేష్, మేస్త్రి సంఘం కార్యవర్గ సభ్యులు పెంచాల శ్రీనివాస్, ప్రభాకర్, బాబూరావు షిండే, కూన గంగాధర్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం కార్మికుల మధ్య ఐక్యతను, పరస్పర సహకారాన్ని మరింత బలోపేతం చేసేలా విజయవంతం చేశారు.

స్వామి గోవింద దేవ్ గిరిజీ మహరాజ్ ఆశీస్సులు తీసుకున్న ఎంపీ అర్వింద్



నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 22 (ప్రజాజ్యోతి) : అయోధ్యలోని 'శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్' సభ్యులైన పూజ్య స్వామి గోవింద దేవ్ గిరి జీ మహరాజ్ ని గురువారం నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ కలిసి వారి దివ్య ఆశీస్సులను పొందారు. ఆయన ప్రస్తుతం మూడు రోజుల పాటు నిర్వహించే 'శ్రీ హనుమాన్ కథ' కార్యక్రమం కోసం ఇందూరుకు విచ్చేశారు. పూజ్య స్వామి జీ ప్రముఖ వేద పండితులు, ఒక గొప్ప ఆధ్యాత్మిక గురువు. విశేషమేమిటంటే మన నగరానికి ప్రాచీనమైన, అసలైన పేరు 'ఇందూరు' అని ఆయనకు బాగా తెలుసునని అన్నారు. అంతేకాకుండా స్వామిజి ఆ పేరును, దాని ప్రాముఖ్యతను ఎంతో కొనియాడారు.

టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షుడుకి దసరా శుభాకాంక్షలు తెలిపిన జిల్లా నాయకులు

నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 22 (ప్రజాజ్యోతి) : టీఎన్జీవో కేంద్ర కార్యాలయంలో ఎంప్లాయిస్ జేఏసీ రాష్ట్ర చైర్మన్, టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్ ని, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ముత్యాల సత్యనారాయణ గౌడ్ ని, రాష్ట్ర కోశాధికారిని ఉమాదేవిని నిజామాబాద్ టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు నాశెట్టి సుమన్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా దసరా పండుగను పురస్కరించుకుని జంబి ఆకు అందజేసి, దసరా శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లా ఉద్యోగుల సమస్యలపై చర్చించారు. రాష్ట్ర చైర్మన్ ను కలిసిన వారిలో జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్, వీరితో పాటు టీఎన్జీవో రాష్ట్ర కార్యదర్శి పోల శ్రీనివాస్, జిల్లా కోశాధికారి నిరంజన్ గౌడ్ తదితరులు హాజరై శుభాకాంక్షలు తెలిపారు.



మైనర్ల చేతుల్లో ట్రాక్టర్లు.. అధికారుల పర్యవేక్షణ ఏదీ?



ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరిది?

కమ్మర్ పల్లి (ప్రజాజ్యోతి) అక్టోబర్ - 22 : గ్రామీణ ప్రాంతాల్లో మైనర్లు ట్రాక్టర్లు నడుపుతుండటం ఆందోళన కలిగిస్తోంది. మండల కేంద్రం తో పాటు మండలం లోని గ్రామాల్లో బాలురు ట్రాక్టర్ డ్రైవింగ్ చేయడం మాములు అయిపొయింది. మండల కేంద్రం లో గురువారం జాతీయ రహదారి పై రెండు ట్రాక్టర్ లను చిన్న పిల్లలే ట్రాక్టర్ లను నడుపుతున్న దృశ్యం చూడవచ్చు. డ్రైవింగ్ లైసెన్స్ పొందడానికి అవసరమైన వయస్సు లేని బాలురు ట్రాక్టర్ల స్టీరింగ్ పట్టి రోడ్లపై తిరుగుతుండటం ప్రజల భద్రతకు ముప్పుగా మారుతోంది. ఇలాంటి ఘటనలపై సంబంధిత అధికారులు దృష్టి సారించకపోవడంపై ప్రజలు ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. ట్రాక్టర్ నడపడం సాధారణ విషయం కాదు. ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా ప్రమాదాలు జరిగి ప్రాణనష్టం సంభవించే అవకాశం ఉంది. మైనర్లకు ట్రాక్టర్లు అప్పగిస్తున్న యజమానులు, తల్లిదండ్రులు తమ బాధ్యతను గుర్తించాలని ప్రజలు కోరుతున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి గ్రామాల్లో తనిఖీలు నిర్వహించి, మైనర్ల చేతుల్లోకి ట్రాక్టర్లు వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రమాదం జరిగిన తర్వాత స్పందించడం కంటే, ముందుగానే చర్యలు తీసుకుని ప్రాణాలను కాపాడాలని కోరుతున్నారు.

ఆర్టీసీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రాంతీయ మేనేజర్ ఎస్.వి.జి.కృష్ణ



నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 22 (ప్రజాజ్యోతి) : ప్రయాణికులు ఆర్టీసీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని నిజామాబాద్ ప్రాంతీయ మేనేజర్ ఎస్.వి.జి.కృష్ణ కోరారు. నిజామాబాద్ రీజియన్ పరిధిలోని గ్రామీణ ప్రాంతాల నుంచి నగరాలకు, అదేవిధంగా నగరాల నుంచి తిరిగి గ్రామాలకు ప్రయాణించే ప్రయాణికుల సౌకర్యార్థం టీజీఎస్ ఆర్టీసీ బస్సు సేవలను వినియోగించుకోవాలని ప్రజలకు సూచించారు. ప్రజలు తమ ప్రయాణాలను సులభంగా, సౌకర్యవంతంగా ప్లాన్ చేసుకోవడానికి టీజీఎస్ఆర్టీసీ ఆన్‌లైన్ బుకింగ్ సదుపాయాన్ని కూడా అందుబాటులో ఉంచిందన్నారు. ప్రయాణికులు ఎఽఎష్ర్తంతీఎఎబం.అఅ? వెబ్‌సైట్‌ను, అందుబాటులో ఉన్న బస్సు సర్వీసుల వివరాలను తెలుసుకోవడంతో పాటు ఆన్‌లైన్‌లో టికెట్లు బుక్ చేసుకోవచ్చన్నారు. ప్రయాణికులు ముందుగానే ఆన్‌లైన్‌లో టికెట్లు బుక్ చేసుకోవడం ద్వారా తమ ప్రయాణాన్ని మరింత సులభతరం చేసుకోవచ్చన్నారు.

పీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్ ను కలిసిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కార్యవర్గం



నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 22 (ప్రజాజ్యోతి) : ఇటీవల నూతనంగా ఎన్నికైన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కార్యవర్గం టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ను మర్యాద పూర్వకంగా కలిసారు. గురువారం ఆర్ అండ్ బి గెస్ట్ హౌజ్ లో టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కు చైర్మన్ పోతన్కర్ లక్ష్మీనారాయణ, వైస్ చైర్మన్ డాక్టర్ సీను నాయక్, ట్రెజరర్ కెంపుల నాగరాజు, ఎగ్జిక్యూటివ్ సభ్యులు రంజిత్ సింగ్, జగన్ మోహన్ గౌడ్, సభ్యులు పద్మ సుభాష్ లు కలిసి పుష్పగుచ్ఛం అందజేసి దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అభివృద్ధికి కృషి చేయాలని పేర్కొన్నారు. రాజకీయాలకు అతీతంగా, ప్రజా సేవయే లక్ష్యంగా ముందుకు వెళ్లాలని సూచించారు. సొసైటీ అభివృద్ధికి తనవంతు సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీని సందర్శించాలని సొసైటీ ప్రతినిధులు కోరగా, తప్పకుండా తొందరలోనే రెడ్ క్రాస్ సొసైటీ కార్యాలయం, భవనం పరిశీలనకు వస్తానని చెప్పారు.

జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పండుగ సాయన్నజయంతి



నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 22 (ప్రజాజ్యోతి) : జాతీయ బీసీ సంక్షేమ సంఘం నిజామాబాద్ జిల్లా ఆధ్వర్యంలో పండగ సాయన్న జయంతి ఘనంగా నిర్వహించారు. గురువారం ఆర్ అండ్ బి గెస్ట్ హౌజ్ లో పండుగ సాయన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ళర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కెంపు నాగరాజు,రాష్ట్ర నాయకులు పోతంకల్ లక్ష్మీనారాయణ, ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు మెతుకు శివకుమార్ ,యూత్ విభాగం అధ్యక్షులు పెంచల మహేష్, ముదిరాజ్ నాయకులు బీసీ నాయకులు పాల్గొన్నారు.

కాళేశ్వరం ప్రాజెక్టుతో కల్వకుంట్ల కుటుంబమే లబ్ధి పొందింది

పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అర్వింద్





నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 22 (ప్రజాజ్యోతి) : కాళేశ్వరం ప్రాజెక్టుతో కల్వకుంట్ల కుటుంబమే లబ్ధి పొందిందని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అర్వింద్ అన్నారు. లక్షల ఎకరాల మాగాణి అంటూ రైతులకు ఆశలు కల్పించి తెలంగాణను లక్ష కోట్ల ఖజానాగా మార్చుకుని కేసీఆర్, తన కుటుంబం జేబులో వేసుకున్నారని ఎంపీ అర్వింద్ ఆరోపించారు. గురువారం జిల్లా కేంద్రంలోని బీజేపీ పార్టీ కార్యాలయంలో ఏ ర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంపీ అర్వింద్ మాట్లాడుతూ కేంద్ర జలశక్తి మంత్రి పార్లమెంట్ లో సుమారు రూ.లక్ష కోట్లు నీటిపాలయ్యాయని చెప్పిన విషయాన్ని ప్రస్తావించారు. ఒక ప్రభుత్వం నిర్మాణంలో అవకతవకలకు పాల్పడితే మరో ప్రభుత్వం లోపాలను సరిదిద్దడంలో నిర్లక్ష్యం వహించిందని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో తొలుత అనుకున్న డిజైన్లకు, తర్వాత అమలు చేసిన విధానాలకు మధ్య తేడాలున్నాయని ఎంపీ అర్వింద్ పేర్కొన్నారు. జియోటెక్నికల్ అధ్యాయనాలు, నాణ్యత ప్రమాణాలు, నిర్మాణ పద్ధతులపై అనేక ప్రశ్నలు తలెత్తాయని చెప్పారు. 2023లోనే బ్యారేజీల్లో సమస్యలు బయటపడినప్పుడు తగిన మరమ్మత్తులు చేపట్టి ఉంటే పరిస్థితి ఇంత తీవ్రంగా మారేది కాదన్నారు. అనాటి ప్రభుత్వం రాజకీయ ప్రయోజనాలకే ప్రాధాన్యమిచ్చిందని విమర్శించారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అధికారులు అప్పట్లోనే పరిశీలించి, మరమ్మత్తులు, పునరుద్దరణ చర్యలు చేపట్టాలని సూచించిన విషయాన్ని ఎంపీ గుర్తు చేశారు. అయినప్పటికీ సరైన సమయంలో చర్యలు తీసుకలేదని ఆరోపించారు. ప్రకృతి వైపరీత్యాలు ఎవరి చేతుల్లోనూ ఉండవని, అయితే వాటిని ఎదుర్కొనేందుకు ముందస్తు ప్రణాళికలు, పటిష్టమైన నీటిపారుదల వ్యవస్థలు అవసరమని అన్నారు. బీఆర్ఎస్ పాలనలో సాగునీటిరంగంతో పాటు వైద్యం, గృహ నిర్మాణం, వ్యవసాయం, ఉపాధి రంగాలు దెబ్బతిన్నాయని ఆరోపించారు. పంటల సాగును నిలిపివేయాలని సూచించే ముందు రైతులకు ఎకరాకు రూ.50 వేల చొప్పున నష్టపరిహారం ప్రకటించి చెల్లించాలన్నారు. పంటల ప్రణాళిక, సాగునీటి నిర్వహణ, పాత ప్రాజెక్టుల మరమ్మత్తులపై ప్రభుత్వం దృష్టి పెట్టడం లేదవి విమర్శించారు. నిజామాబాద్ లో కీలకమైన మాదవనగర్ రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణంపై ఎంపీ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. 2024 అక్టోబర్ 22న అదనపు అంచనాలు, డిజైన్ మార్పులకు సంబంధించిన ప్రతిపాదనలు పంపినప్పటికీ ఆర్థిక అనుమతుల విషయంలో జాప్యం జరుగుతుదని తెలిపారు. బ్లాక్ సాయిల్ కారణంగా పునాది డిజైన్ లో మార్పులు చేయాల్సి రావడంతో సుమారు రూ.9 కోట్ల అదనపు వ్యయం అవసరమైందని వివరించారు. ఈ అంశంపై సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడవని, రోడ్లు, భవనాల శాఖ మంత్రితోనూ చర్చించినట్లు చెప్పారు. అయినప్పటికీ పనులు ముందుకు సాగకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. బిల్లులు పెండింగ్ లో ఉండటం, నిధుల విడుదలలో జాప్యం, రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో మిగిలిన పనులు పూర్తి కాకపోవడం సమస్యగా మారాయని పేర్కొన్నారు. అర్సపల్లి ఆర్వోబి పనులు, భూసేకరణ, పెండింగ్ బిల్లులు, మాదవనగర్ నిర్మాణ పురోగతిపై అధికారులు తక్షణమే స్పందించాలని అర్వింద్ కోరారు. రైల్వేశాఖకు సంబంధించిన పనులు పూర్తయిన చోట రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోని పనులే మిగిలాయని చెప్పారు. ప్రజలకు వాస్తవ పరిస్థితులు తెలియజేస్తామని, వచ్చే వారం మాదవనగర్ ఆర్ వోబి అంశంపై ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. బోధన్ ష్టెఓవర్లు, ఇతర ఆర్ వోబిల నిర్మాణంలో ప్రతిపాదనలు, అనుమతులు, నిధుల విడుదల వేగవంతం కావాలని అన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో వ్యవహరించి ప నులు పూర్తి చేయాలని సూచించారు. బీజేపీ ప్రభుత్వం వస్తే పసుపు క్వింట్ కు రూ.50 వేల ధర సాధించి చూపిస్తామని గతంలో హామీ ఇచ్చినట్లు ఎంపీ అరవింద్ పేర్కొన్నారు. అవసరమైతే బాండ్ పేపర్ పై రాసి ఇస్తానని కూడా చెప్పినట్లు గుర్తు చేశారు. పసుపు రైతుల ప్రయోజనాల కోసం తన హామీకి కట్టుబడి ఉన్నానని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ, పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు స్రవంతిరెడ్డి, బీజేపీ కార్పొరేటర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

టీ.జీ.పీ.ఎస్.సీ పరీక్షా కేంద్రంలో ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్

నిమిషం ఆలస్యమైనా లోనికి అనుమతి ఉండదని స్పష్టీకరణ





నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 22 (ప్రజాజ్యోతి) : తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆధ్వర్యంలో ఈ నెల 24, 26వ తేదీలలో కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ (సీ.బీ.టీ) విధానంలో పరీక్షలు జరుగనున్న నేపధ్యంలో కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం సాయంత్రం పరీక్షా కేంద్రాన్ని సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. కాలుష్య నియంత్రణ మండలిలో ఖాళీగా ఉన్న అసిస్టెంట్ సైంటిస్టు (అనలిస్ట్), అసిస్టెంట్ ఎన్విరాన్మెంటల్ ఇంజినీర్ పోస్టుల భర్తీ కోసం టీజీపీఎస్సీ ద్వారా ఈ నెల 24, 26 తేదీలలో జిల్లాలోని అర్సపల్లిలో గల ఏ.వీ ఎంటర్ ప్రైజెస్ సెంటర్ లో పరీక్షలు నిర్వహించనుండగా, పరీక్షా కేంద్రంలో సరిపడా కంప్యూటర్లు, సీసీ కెమెరాలు, బయోమెట్రిక్ ధృవీకరణ పరికరాలు, ఇంటర్నెట్ కనెక్షన్ ఇత్యాది సదుపాయాలు అందుబాటులో ఉన్నాయా లేవా అని కలెక్టర్ గమనించారు. విద్యుత్ అంతరాయం ఏర్పడకుండా చూడాలని, పరీక్షా కేంద్రంలో తాగునీరు, వైద్య సదుపాయాలు సమకూర్చా లని అధికారులను ఆదేశించారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి తప్పిదాలు, లోటుపాట్లకు తావులేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, ఎగ్జామ్ సెంటర్ల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని, క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించి అభ్యర్థులను లోనికి పంపాలని, ఎలక్ట్రానిక్ ఉపకరణాలను అనుమతించకూడదని సూచించారు. కాగా, నిర్ణీత సమయానికి ముందే అభ్యర్థులు పరీక్షా కేంద్రం వద్దకు చేరుకోవాలని కలెక్టర్ హితవు పలికారు. అభ్యర్థులకు ఉదయం 10.00 గంటల నుండి మధ్యాన్నం 12.30 గంటల వరకు మొదటి సెషన్, మధ్యాహ్నం 2.30 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు సెకండ్ సెషన్ పరీక్షలు జరుగుతాయని అన్నారు. మొదటి సెషన్ పరీక్షకు సంబంధించి ఉదయం 8.00 గంటల నుండే పరీక్షా కేంద్రం లోనికి వెళ్లేందుకు అనుమతించ డం జరుగుతుందని, 9.30 గంటలకు గేట్లు మూసివేస్తా రని, నిమిషం ఆలస్యం అయినా అనుమతించబ డరని తెలిపారు. సెకండ్ సెషన్ పరీక్షకు సంబంధించి మధ్యాహ్నం 12.30 గంటల నుండి లోనికి అనుమతించడం జరుగుతుందని, 2 గంటలకు గేట్లు మూసివేస్తారని కలెక్టర్ వెల్లడించారు. నిర్ణీత సమయం దాటిన మీదట ఆలస్యంగా వచ్చిన అభ్యర్థులను ఎట్టి పరిస్థితుల్లోనూ లోనికి పంపడం జరుగదని అన్నారు. పరీక్షా సమయం ప్రారంభం అయిన మీదట ముగిసేంత వరకు పరీక్ష కేంద్రం నుండి ఎవరూ బయటకు వెళ్లకూడదని తెలిపారు. పరీక్షా కేంద్రంలో ఎగ్జామినేషన్ డ్యూటీలో పాల్గొంటున్న అధికారులు, సిబ్బందికి సంబంధించిన బంధువులు ఎవరూ పరీక్ష రాయడం లేదని వారి నుండి ధృవీకరణ పత్రం తీసుకోవాలని కేంద్రం నిర్వాహకులను ఆదేశించారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ భుజంగరావు, ఆర్డీఓ రాజేంద్రకుమార్, ట్రైనీ సబ్ కలెక్టర్ సందీప్, ఇంచార్జి డీ.ఈ.ఓ సాయాగౌడ్, డీ.ఐ.ఈ.ఓ రవికుమార్, డీ.ఎం.హెచ్.ఓ డాక్టర్ రాజశ్రీ, పరీక్షా కేంద్రం నిర్వాహకుడు అయూబ్, తహసిల్దార్ హరికిషోర్ తదితరులు ఉన్నారు.

పండుగ సాయన్న ధైర్య సాహసాలు అందరికీ స్ఫూర్తిదాయకం

జయంతి వేడుకలో ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, కలెక్టర్ ఇలా త్రిపాఠి





నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 22 (ప్రజాజ్యోతి) : అణగారిన, బడుగు బలహీన వర్గాల వారి కోసం పండుగ సాయన్న కనబరచిన ధైర్య సాహసాలు, చూపిన తెగువ అందరికీ స్ఫూర్తిదాయకం అని రాష్ట్ర శాసన మండలి సభ్యులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారూ. పండుగ సాయన్న 174వ జయంతిని ప్రభుత్వ ఆదేశాల మేరకు వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గురువారం నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ప్రధాన సమావేశ మందిరంలో అధికారికంగా నిర్వహించారు. ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరు కాగా, కలెక్టర్ ఇలా త్రిపాఠి, నగర మేయర్ కే.ఉమారాణి, మాజీ ఎమ్మెల్సీ మైనంపల్లి హన్మంత్ రావు, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్ తదితరులు పాల్గొని పండుగ సాయన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ పండుగ సాయన్న ఒక వ్యక్తిగా కాకుండా మహాశక్తిగా మారి ఆనాటి భూస్వాములు, దొరల అరాచకాలకు వ్యతిరేకంగా వీరోచితంగా పోరాడిన ధీరుడు అని కొనియాడారు. సామాజిక అసమానతలు, అన్యాయాలకు వ్యతిరేకంగా ప్రజల పక్షాన నిలిచి పోరాటం సాగించిన సాయన్న సాహసం తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని, ఆయన కేవలం ఒక్క ముదిరాజ్ వర్గానికే కాకుండా అన్ని వర్గాల వారికి ఆరాధ్యుడని అన్నారు. ఆయన చూపిన మార్గంలో ముందుకు సాగాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని గుర్తు చేశారు. సమానత్వం, సామాజిక న్యాయం కోసం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని, బీ.సీలకు జనాభా నిష్పత్తి మేరకు సరైన ప్రాతినిధ్యం కల్పించేందుకు కుల గణన జరిపించిందని, కేంద్రం ఆమోదం తెలుపనప్పటికీ స్థానిక సంస్థల్లో బీ.సీలకు మున్సిపల్ మేయర్, చైర్మన్ పదవులను 53 శాతం కేటాయించబడేలా చూశామన్నారు. ముదిరాజ్ లు రాజ్యాధికార సాధన దిశగా పండుగ సాయన్న స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, భూస్వాములు, జమిందార్ల ఆగడాలు హెచ్చు స్థాయిలో ఉన్న ఆనాటి రోజుల్లోనే పండుగ సాయన్న వారికి వ్యతిరేకంగా బడుగు, బలహీన వర్గాల వారి కోసం చేసిన పోరాటం ఎంతో గొప్పదని అన్నారు. ఆయన స్ఫూర్తితో నేటి తరం వారు ముందుకు సాగాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. విద్యతోనే అన్ని రంగాలలో రాణించడం జరుగుతుందని, భావితరాలకు చక్కటి భవిష్యత్తును అందించేందుకు, వారి హక్కులను వారు సాధించుకునేందుకు బాలబాలికలు అందరిని తప్పనిసరిగా చదివించాలని పిలుపునిచ్చారు. మహనీయులను స్మరించుకుంటూ, వారి స్ఫూర్తితో సమాజ అభ్యున్నతికి ప్రతి ఒక్కరు పాటుపాడాలనే సదాశయంతో ప్రభుత్వం మహనీయుల జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహిస్తోందని అన్నారు. ఈ క్రమంలో పండుగ సాయన్న జయంతిని అధికారికంగా జరుపుకోవడం ఎంతో ఆనందం కలిగించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వి.భుజంగరావు, జిల్లా బీ.సీ సంక్షేమ శాఖ అధికారి సాయికుమార్, నుడా చైర్మన్ కేశ వేణు, నిజామాబాద్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నగేష్ రెడ్డి, బి.రామకృష్ణ, ముదిరాజ్ సంఘం ప్రతినిధులు కే.రమేష్, మెతుకు శివ, రవిరాజ్, నారాయణ, బీ.సీ సంఘాల నాయకులు, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

బీసీ స్టడీ సర్కిల్ ను సందర్శించిన కలెక్టర్

నిమిషం ఆలస్యమైనా లోనికి అనుమతి ఉండదని స్పష్టీకరణ



నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 22 (ప్రజాజ్యోతి) : జిల్లా కేంద్రంలోని సుభాష్ నగర్ లో కొనసాగుతున్న బీ.సీ స్టడీ సర్కిల్ ను కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం సాయంత్రం సందర్శించారు. ఇది అద్దె భవనంలో కొనసాగుతుండడంతో తగిన సదుపాయాలు అందుబాటులో ఉన్నాయా లేవా అని కలెక్టర్ నిశిత పరిశీలన జరిపారు. స్టడీ సర్కిల్ లో ఎంతమంది శిక్షణ పొందుతున్నారు, వారికి ఎలాంటి శిక్షణ అందిస్తున్నారు, ఎంతమందికి ఇప్పటివరకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించాయి, దీని నిర్వహణకు ప్రతీ నెల ఎంత మొత్తం వ్యయం అవుతోంది తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. బీ.సీ స్టడీ సర్కిల్ కు శాశ్వత ప్రాతిపదికన రూ. 3.65 కోట్లను వెచ్చిస్తూ పక్కా భవనం నిర్మాణం కోసం గంగాస్తాన్ లో 2016 లోనే శంకుస్థాపన చేసినప్పటికీ న్యాయపరమైన సమస్య కారణంగా పనులు చేపట్టలేకపోతున్నారని పలువురు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. దీంతో కలెక్టర్ ఇలా త్రిపాఠి గంగాస్తాన్ లో బీ.సీ స్టడీ సర్కిల్ భవన నిర్మాణం కోసం ఉద్దేశించిన స్థలాన్ని సైతం సందర్శించి పరిశీలించారు. న్యాయపరమైన అడ్డంకులను అధిగమించేందుకు తగిన చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ భుజంగరావు, ఆర్డీఓ రాజేంద్రకుమార్, ట్రైనీ సబ్ కలెక్టర్ సందీప్, ఇంచార్జి డీ.ఈ.ఓ సాయాగౌడ్, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి సాయికుమార్, బీ.సీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ వెంకన్న తదితరులు ఉన్నారు.

నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డిని కలిసి దసరా శు భాకాంక్షలు తెలిపిన బంజారా నాయకులు



సిరికొండ, ప్రజా జ్యోతి నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి కలిసి దసరా శుభాకాంక్షలు తెలియజేసిన మండల బంజారా నాయకులు మరియు బంజారా భవనం కొరకు నిధులు మంజూరు చేయాలని కోరడం జరిగింది ఎమ్మెల్యే బంజారా భవనానికి నిధులు మంజూరు కోసం హామీ ఇచ్చారని వారికి మండల బంజారా నాయకులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల బంజారా సంఘ అధ్యక్షులు రూప్సింగ్ నాయక్, మోజీరామ్, శివాజీ నాయక్, జీవన్, రామ్ సింగ్ పాల్గొన్నారు

బీజేపీ ఓబీసీ మోర్చా జనరల్ సెక్రటరీగా తన్నీరు శ్రీనివాస్ బాధ్యతల స్వీకరణ



పార్టీ అభివృద్ధికి, బీసీల సంక్షేమానికి కృషి చేస్తానని వెల్లడి

ఇందల్వాయి, అక్టోబర్ 22,(ప్రజా జ్యోతి): ఇందల్వాయి మండల కేంద్రంలోని అన్సాన్ పల్లి గ్రామానికి చెందిన తన్నీరు శ్రీనివాస్ ను బీజేపీ ఓబీసీ మోర్చాలో జనరల్ సెక్రటరీగా బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యుడు ధర్మపురి అరవింద్ చేతుల మీదుగా నియక పత్రం అందజేసినట్లు ఆయన తెలిపారు.తనకు ఈ కీలక బాధ్యతలు అప్పగించిన ఎంపీ ధర్మపురి అరవింద్ గారికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. పార్టీ సంస్థాగత బలోపేతానికి కృషి చేయడంతో పాటు, వెనుకబడిన తరగతుల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి తన వంతు ప్రయత్నం చేస్తానని తెలిపారు. బీసీలకు ప్రభుత్వ పథకాలు అందేలా అవగాహన కల్పించడం, వారి హక్కులు, సంక్షేమం, అభివృద్ధికి సంబంధించిన అంశాలపై ప్రజల్లో చైతన్యం తీసుకురావడం తన ప్రాధాన్యతలుగా ఉంటాయని పేర్కొన్నారు. అలాగే, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడం, పార్టీ సిద్ధాంతాలు, విధానాలను క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లడం, కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ పార్టీ బలోపేతానికి కృషి చేయడం లక్ష్యంగా ముందుకు సాగుతానని తెలిపారు. పార్టీ నాయకత్వం తనకు అప్పగించిన బాధ్యతలను నిబద్ధతతో నిర్వహిస్తూ, ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటానని తన్నీర్ శ్రీనివాస్ వెల్లడించారు.

ఎమ్మెల్యే భూపతిరెడ్డిని కలిసిన సిరికొండ కాంగ్రెస్ నాయకులు



సిరికొండ, ప్రజా జ్యోతి నిజాంబాద్ రూలర్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డిని మర్యాదపూ ర్వకంగా కలిసి దసరా శు భాకాంక్షలు తెలియజేసిన యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు మోటల రాము ఈ కార్యక్రమంలో సిరికొండ గ్రామ శాఖ అధ్యక్షుడు రాజు హుస్సేన్ నగర్ గ్రామ శాఖ అధ్యక్షుడు తేనేటి జీవన్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

గ్రామాభివృద్ధికి మరిన్ని నిధులు మంజూరు చేస్తాం

ప్రజా జ్యోతి, అక్టోబర్ 22. రాష్ట్ర వ్యవసాయ శాఖ ముఖ్య సలహాదారులు ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, చేతుల మీదుగా నూతన ఐకెపి భవనం ప్రారంభం పొతంగల్ మండల కేంద్రంలోని జల్ల పల్లి ఆభాధిలో శ్రీ జగదాంబ మాత, సేవాలాల్ మహారాజ్ మందిరం నాలుగో వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర అగ్రోస్ ఇండస్ట్రియల్ చైర్మన్ కాసుల బాలరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జగదాంబ మాత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రూ 10 లక్షల వ్యయంతో నిర్మించిన ఐకెపి భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మహిళలు స్వయం సహాయక సంఘాల ద్వారా ఆర్థికంగా





అభివృద్ధి సాధించి, స్వయం సమృద్ధి దిశగా ముందుకు సాగాలని సూచించారు. గ్రామాభివృద్ధికి మరిన్ని నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. మైనార్టీ కభరస్థాన్ కు ప్రహరీ గోడ నిర్మాణంతో పాటు ముదిరాజ్ కులస్తుల పెద్దమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి త్వరలోనే నిధులు మంజూరు చేస్తానని తెలిపారు. అనంతరం స్థానిక సర్పంచ్ వివేక్, గ్రామ పెద్దలు ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డిని గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పోతంగల్ మండల నాయకులు డ్వాక్రా మహిళలు, అధికారులు, స్థానిక వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

మానవ హక్కుల పరిరక్షణే లక్ష్యం.. ఉన్నత విద్యతో సామాజిక సేవకు సదానంద్ ముందడుగు

ఎన్ ఎచ్ ఆర్ పి ఎఫ్ నిజామాబాద్ జిల్లా అదనపు కార్యదర్శిగా నియామకం.. ప్రజలకు రాజ్యాంగ, మానవ హక్కులపై అవగాహన కల్పించడమే ధ్యేయం



ఇందల్వాయి, అక్టోబర్ 22,(ప్రజా జ్యోతి): సమాజంలో ప్రతి ఒక్కరికీ మానవ హక్కులు, రాజ్యాంగం కల్పించిన హక్కులపై అవగాహన కల్పిస్తూ, ప్రజలకు నిరంతరం సేవ చేయాలనే సంకల్పంతో దుంపల సదానంద్ సాగుతున్నారాని సామాజిక సేవను తన జీవిత లక్ష్యంగా ఎంచుకున్న ఆయన, విద్య ద్వారా సమాజంపై మరింత అవగాహన పెంపొందించుకుంటూ ప్రజలకు సేవ చేయాలనే ఆశయంతో ఉన్నత విద్యను కొనసాగిస్తున్నారాని .ఇటీవల నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం (ఎన్ ఎచ్ ఆర్ పి ఎఫ్) సంస్థ తరఫున సదానంద్ ను నిజామాబాద్ జిల్లా అదనపు కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించారు. ఈ బాధ్యతల ద్వారా ప్రజలకు మానవ హక్కులు, రాజ్యాంగ హక్కులు, పౌరుల బాధ్యతలపై అవగాహన కల్పించడంతో పాటు, హక్కులకు సంబంధించిన సమస్యలపై ప్రజలకు సరైన సమాచారం అందించాలనే లక్ష్యంతో ఆయన ముందుకు సాగుతున్నారు.

విద్యతో సామాజిక చైతన్యం

విద్య మనిషి జీవితాన్ని ఉన్నత స్థాయికి తీసుకెళ్లడమే కాకుండా, సమాజంలోని సమస్యలను అర్థం చేసుకోవడానికి దోహదపడుతుందని సదానంద్ విశ్వసిస్తున్నారు. ఈ ఆలోచనతో గత సంవత్సరం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ద్వారా పీజీడీహెచ్ఆర్ కోర్సును ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించారు. అలాగే సిపిఎఫ్ఎన్ కోర్సును కూడా పూర్తి చేశారు. ప్రస్తుతం ఈ విద్యా ప్రస్థానాన్ని కొనసాగిస్తూ మాస్టర్ ఆఫ్ సోషల్ వర్క్ (మీఔ) కోర్సును అభ్యసిస్తున్నారు. సామాజిక రంగంపై మరింత లోతైన అవగాహన సంపాదించడంతో పాటు, ప్రజల సమస్యలను అర్థం చేసుకుని వారికి ఉపయోగపడే విధంగా సేవలందించాలనే ఉద్దేశంతో ఆయన విద్యాభ్యాసాన్ని కొనసాగిస్త

ధాన్యం కొనుగోళ్లపై పిఏసిఎస్ లో ప్రత్యేక సమావేశం



ప్రజా జ్యోతి,లింగంపేట్ అక్టోబర్ 22 లింగంపేట మండలం కేంద్రంలోని పిఏసిఎస్ కార్యాలయంలో చైర్మన్ బుర్ర నారగాడ్ అధ్యక్షతన పాలకవర్గ సమావేశం నిర్వహించారు, ధాన్యం కొనుగోలు సజావుగా సాగేలా చూడాలని అలాగే రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని చైర్మన్ బుర్ర నారా గౌడ్ సూచించారు, ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈఓ పెంటయ్య మరియు పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

టిఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలిగా నియమాకం



ప్రజా జ్యోతి,లింగంపేట్ అక్టోబర్ 22 లింగంపేట మండలం భవానిపేట గ్రామానికి చెందిన తెలంగాణ రక్షణ సేన మహిళా విభాగం అధ్యక్షురాలిగా ఎండి మదర్ బిని నియమించినట్లు మండల అధ్యక్షుడు పోకల సాయిరాం తెలిపారు, పార్టీ అధ్యక్షురాలు కవిత ఆదేశాల మేరకు ఎల్లారెడ్డి నియోజకవర్గ ఇంచార్జ్ సంపత్ గౌడ్ సూచనల మేరకు ఈ నియామకం చేపట్టినట్లు పేర్కొన్నారు పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని నూతన అధ్యక్షురాలు మదర్ బి తెలిపారు నియామకానికి సహకరించిన వారికి అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

శిల ఫలకల పైన వార్డు సభ్యుల పేర్లు నమోదు చేయాలి



రామారెడ్డి మండలం పోరం

కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 22(ప్రజా జ్యోతి) రామారెడి మండల వార్డు సభ్యుల కమిటీ సమావేశం నిర్వహించిన అనంతరం ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపీడీవోకు వినతి పత్రం అందజేయడం జరిగింది. కమిటీ సభ్యులు మాట్లాడుతూ గౌరవ వేతనం, శిలాఫలకాల పైనా వార్డు సభ్యుల పేర్లు,వారికి తగిన గౌరవశీ కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని,డిమాండ్స్ నీ పై అధికారులకు తెలియ చేయాలని కమిటీ వారు తెలపడం జరిగింది. ఇందులో భాగంగా రామారెడ్డి మండల వార్డు సభ్యుల అధ్యక్షులు చెన్నశెట్టి ప్రశాంత్, గౌరవ అధ్యక్షుడు పిప్పరి లింబాద్రి, ఉపాధ్యక్షులు కరికే సత్యరాజ్, మహిళా విభాగపు అధ్యక్షురాలు ఉమ, కార్యదర్శి రెడ్డి మల్లేష్, సలహాదారులు శ్రీనివాస్ ఇట్టి కార్యక్రమం పాల్గొని వార్డు సభ్యుల డిమాండ్స్ నీ తెలియజేయడం జరిగింది.

టిపిసిసి అధ్యక్షుడిని కలిసిన మహేందర్ రెడ్డి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 22(ప్రజా జ్యోతి)నిజామాబాద్ లో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను గురువారం మర్యాదపూర్వ కలవడం జరిగింది. ఈ సందర్భంగా దసరా శుభాకాంక్షలు తెలుపుతూ రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘటన తెలంగాణ కన్వీనర్ గీరెడ్డి మహేందర్ రెడ్డి కి సహకరించిన తెలంగాణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి ధన్యవాదాలు తెలపడం జరిగింది.



ఘనంగా కొమరం భీమ్ జయంతి



ప్రజా జ్యోతి,లింగంపేట్ అక్టోబర్ 22 లింగంపేట మండలం కోర్పో ల్ గ్రామంలో ఆదివాసి నాయక పోడు సేవా సంఘం ఆధ్వర్యంలో కొమరం భీం జయంతిని ఘనంగా నిర్వహించారు ఆదివాసీల హక్కుల కోసం జల్ జంగిల్ జమీన్ నినాదంతో నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడిన కొమురం భీం సేవలు చిరస్మరణీయమన్నారు, ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పుట్టా వెంకట్ తో పాటు నాయకపోడు సేవా సంఘం సభ్యులు మరియు తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

కాలభైరవ స్వామి హుండీ లెక్కింపు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 22 (ప్రజా జ్యోతి) శ్రీ కాలభైరవ స్వామి దేవస్థానం ఈసన్నపల్లి- రామారెడ్డి ఇరు గ్రామాలలో కొలువై ఉన్న పవిత్రమైన పుణ్యక్షేత్రం శ్రీ కాలభైరవ స్వామి వారి హుండీలు గురువారం లెక్కింపు ఏడు నెలల తదాంతరం చేపట్టారు. 11,25,174/- రూపాయిలు లెక్కింపు జరగడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమంలో ఇరు గ్రామాల సర్పంచులు బండి ప్రవీణ్ , ఉప సర్పంచ్ నవీన్,సర్పంచ్ దోకి లచ్చయ్య , అభివృద్ధి కమిటీ చైర్మన్ చింతల శంకర్, అభివృద్ధి కమిటీ సభ్యులు సిహెచ్ బైరయ్య,ఏ.గంగరాజం గౌడ్,ఈ. పెద్దస్వామి,బి. రామ్ సింగ్,జి పి ఓ. స్వామి,దేవాదాయ శాఖ పరిశీలకులు సత్యనారాయణ, ఆలయ కార్యనిర్వాహణా ధికారి ప్రభు రామచంద్రం గుప్తా, జూనియర్ అసిస్టెంట్ లక్ష్మణ్, ఆలయ పూజారి శ్రీనివాస్ శర్మ, వంశీకృష్ణ, ఆలయ సేవకులు నాగరాజు, భరత్, భక్తులు గ్రామ సేవకులు మహిళలు పాల్గొన్నారు.

జీవితంపై విరక్తి చెంది వ్యక్తి మృతి



ఎస్సై టీ. మురళి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 22 (ప్రజా జ్యోతి)కుటుంబ కలహాల నేపథ్యంలో ఓ వ్యక్తి జగదాంబ తండా గ్రామానికి చెందిన రాలబండి రాలబండి కళ్యాణ్(30), భార్య లాస్యకు నెల రోజుల క్రితం కుటుంబ కలహాలు చోటుచేసుకున్నాయి. ఈ నేపథ్యంలో లాస్య తన కుమార్తె ఆధ్యను తీసుకుని పుట్టింటికి వెళ్లిపోయింది. ఈ విషయమై మనస్తాపానికి గురైన కళ్యాణ్ గురువారం ఉదయం తన ఇంట్లో ఫ్యాన్‌కు నైలాన్ తాడుతో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ఫిర్యాదు రాగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు రామారెడ్డి ఎస్సై టి.మురళి తెలిపారు.

ఎండిపోతున్న పంటలకు నష్టపరిహారం చెల్లించాలి

బి ఆర్ ఎస్ నాయకుల డిమాండ్



సదాశివనగర్, అక్టోబర్ 22 (ప్రజాజ్యోతి) ఆరుగాలం కష్టపడి వేసిన పంటలు కండ్ల ముందే ఎండిపోవడంతో రైతులు తీవ్ర ఆందోళన పడుతున్నారని వెంటనే ఎండిన పంటలకు ఎకరాకు 50 వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని మలిదశ ఉద్యమకారుడు సదాశివనగర్ మండల మాజీ జెడ్పిటిసి పడిగెల రాజేశ్వర్ రావు. డిమాండ్ చేశారు. గురువారం సదాశివనగర్ మండలం పద్మాజివాడి చౌరస్తాలో ఆయన బిఆర్ఎస్ నాయకులతో డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఏడాది వర్షభవ పరిస్థితులు ఒకవైపు మరోవైపు ప్రభుత్వం విద్యుత్ కోతలు విధించడం వల్ల పంటలు కళ్ళముందే ఎండిపోతున్నాయి అన్నారు. వందల ఎకరాలు ఉమ్మడి సదాశివనగర్ మండలం లొ వరి పంట ఎండిపోగా మరోవైపు పత్తి పంటలు కండ్ల ముందే ఎండిపోతున్నాయని రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు.ఎన్నోసార్లు విద్యుత్ సబ్ స్టేషన్ ముట్టడించిన విద్యుత్ సరఫరా లో మాత్రం మెరుగు పడలేదన్నారు ఇప్పటికైనా రైతాంగాన్ని కాపాడడానికి కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే ఎండిపోయిన పంటల కు పరిహారం చెల్లించాలన్నారు ఈ సమావేశంలో యూత్ నాయకుడు శివకుమార్. రైతు నాయకులు మల్లయ్య. లక్ష్మయ్య. గంగాధర్ రావు. మల్లుపేట్ గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్. గొల్లపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు రెడ్డి మల్లేష్. నరసాపురం లింగం. చందు. తదితరులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన సర్పంచ్ మంజుల సంతోష్ నాయక్



సిరికొండ, ప్రజా జ్యోతి సిరికొండ మండల కేంద్రంలోని గొప్య తాండ గ్రామపంచాయతీ లో పనిచేసే పారిశుద్ధ్య కార్మికులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన సర్పంచ్ భూక్య మంజుల సంతోష్ నాయక్ మాట్లాడుతూ గ్రామంలో మురుగు కాలువలు చెత్తాచెదరం శుభ్రం చేసే పారిశుద్ధ్య కార్మికులకు నిత్యవసర సరుకులు పంపించడం జరిగిందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో కారోబార్ రామచందర్ గ్రామస్తులు పాల్గొన్నారు

టెక్రియల్ చెరువులో దుర్గామాత విగ్రహాల నిమజ్జనం



భారీ పోలీసు బందోబస్తు మధ్య ప్రశాంతంగా ముగిసిన నిమజ్జన కార్యక్రమం

కామారెడ్డి రూరల్, అక్టోబర్ 22 (ప్రజాజ్యోతి) కామారెడ్డి మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా పూజలందుకున్న దుర్గామాత విగ్రహాల నిమజ్జన కార్యక్రమాన్ని టెక్రియల్ చెరువులో పూర్తి చేసినట్లు దేవునిపల్లి ఎస్ఐ రంజిత్ తెలిపారు. నవరాత్రి ఉత్సవాలు ముగియడంతో భక్తులు భక్తిశ్రద్ధలతో అమ్మవారి విగ్రహాలను నిమజ్జనానికి తరలించారు.నిమజ్జన కార్యక్రమం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. టెక్రియల్ చెరువు వద్ద భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి, నిమజ్జన కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. భక్తులు, ఉత్సవ కమిటీ సభ్యులు పోలీసులకు సహకరించడంతో నిమజ్జన కార్యక్రమం పూర్తయింది.నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఉత్సవ కమిటీలకు, నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు పోలీసులు సహకరించారు. ప్రజల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ నిమజ్జన ఏర్పాట్లు చేపట్టినట్లు ఎస్ఐ రంజిత్ తెలిపారు.

ఆర్టీసీ బస్సు- టిప్పర్ ఢీ త్రుటిలో తప్పిన పెను ప్రమాదం




ప్రజా జ్యోతి,లింగంపేట్ అక్టోబర్ 22 లింగంపేట మండలం ఎల్లమ్మ తండా సమీపంలో టిప్పర్ డ్రైవర్ బీభత్సం సృష్టించాడు అతివేగంగా వచ్చి ఎదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సును ఢీకొట్టడంతో రెండు వాహనాలు కల్వర్టులో ఇరుక్కుపోయాయి, బస్సు డ్రైవర్ రాజు అప్రమత్తంగా వ్యవహరించి బస్సును నియంత్రించడంతో పెను ప్రమాదం తప్పింది బస్సులోని ప్రయాణికులకు స్వల్ప గాయాలు అయ్యాయి ప్రమాదం జరిగిన వెంటనే టిప్పర్ డ్రైవర్ పరార్ అయ్యాడు.

వృద్ధురాలిపై దాడి చేసి ఆభరణాలు అపహరణ

ఒకరి అరెస్టు

చాకచక్యంగా చేదించిన మాచారెడ్డి పోలీసులు

అభినందించిన జిల్లా ఎస్పీ





కామారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 22 (ప్రజా జ్యోతి) 88 ఏళ్ల వృద్ధురాలిని బెదిరించి, దాడి చేసి ఆభరణాలు, నగదు దోపిడీ చేసిన నిందితుడి అరెస్ట్ సాంకేతిక ఆధారాలతో నిందితుడిని గుర్తించి కేసును ఛేదించిన మాచారెడ్డి పోలీసులు 21.10.2026న మధ్యాహ్నం సుమారు 12:30 గంటల సమయంలో గజ్జనాయక్ తండాకు చెందిన 88 ఏళ్ల వృద్ధురాలు ఆగుళ్ళ ఈరమ్మ మాచారెడ్డి చౌరస్తాలోని కల్లు దుకాణం వద్ద నుంచి ఇంటికి తిరిగి వెళ్తుండగా, ఒక గుర్తుతెలియని వ్యక్తి చెట్టు కొమ్మ చూపిస్తానని నమ్మించి ఆమెను ఆటోలో ఎక్కించుకుని చుక్కాపూర్ గ్రామ శివారులోని నిర్మానుష్య ప్రదేశానికి తీసుకెళ్లాడు. అక్కడ వృద్ధురాలిని బెదిరించి, చేతులతో కొట్టి, ఆమె వద్ద ఉన్న వెండి కడియాలు, ఒక గ్రాము బరువున్న బంగారు ముక్కుపుడకతో పాటు సంచిలోని కొంత నగదును బలవంతంగా లాక్కొని పరారయ్యాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు మాచారెడ్డి పోలీస్ స్టేషన్‌లో దోపిడీ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర,ఆదేశాల మేరకు, కామారెడ్డి డీఎస్పీ మధుసూదన్ పర్యవేక్షణలో, కామారెడ్డి రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీధర్, మాచారెడ్డి ఎస్ఐ కె. విజయ్ ఆధ్వర్యంలో రెండు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తు చేపట్టారు. నేరం జరిగిన ప్రాంతంతో పాటు పరిసర ప్రాంతాల్లోని సీసీ కెమెరాల దృశ్యాలను క్షుణ్ణంగా పరిశీలించి, సాంకేతిక ఆధారాల సహాయంతో నిందితుడిని గుర్తించేందుకు పోలీసులు చర్యలు చేపట్టారు.దర్యాప్తులో భాగంగా 22.10.2026 న మాచారెడ్డి పోలీసులు నిందితుడు ఆలకుంట అలియాస్ దండుగుల సాయిలు(34)ను అదుపులోకి తీసుకుని విచారించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం దమ్మన్నపేట గ్రామానికి చెందిన సాయిలు కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు.వ్యక్తిగత ఖర్చులకు డబ్బులు సరిపోక పోవడంతో, సులభంగా డబ్బు సంపాదించాలనే దురుద్దేశంతో ఒంటరిగా ఉన్న వృద్ధురాలిని లక్ష్యంగా చేసుకుని ఈ దోపిడీకి పాల్పడినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. నేరానికి సంబంధించిన వివరాలను సేకరించిన పోలీసులు, నిందితుడిపై చట్టప్రకారం తదుపరి చర్యలు చేపట్టారు. స్వాధీనం చేసుకున్న వస్తువులు నాలుగు వెండి కడియాలు ఈ కేసును సాంకేతిక ఆధారాల సహాయంతో చాకచక్యంగా ఛేదించి, నిందితుడిని త్వరితగతిన గుర్తించి అదుపులోకి తీసుకోవడంలో కృషి చేసిన మాచారెడ్డి ఎస్ఐ కె. విజయ్, పోలీస్ స్టేషన్ సిబ్బందిని జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర అభినందించారు. ప్రజల భద్రతకు, ముఖ్యంగా వృద్ధులు, ఒంటరిగా సంచరించే వ్యక్తుల రక్షణకు పోలీసులు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు.

ఇంట్లో చొరబడి దోపిడి మోటార్ సైకిల్ స్వాధీనం

కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 22(ప్రజా జ్యోతి)

అంజనీ గ్రామంలో వృద్ధురాలి ఇంట్లోకి చొరబడి దోపిడీ చేసిన కేసులో నిందితుడి అరెస్ట్ మోటార్ సైకిల్ స్వాధీనం

సీసీ కెమెరాల దృశ్యాలు, స్థానిక సమాచారం మేరకు, సాంకేతిక ఆధారాలతో దోపిడీ కేసును ఛేదించిన పెద్దకొడపగల్ పోలీసులు

అంజనీ గేటు వద్ద నిందితుడి అరెస్ట్

కేసు వివరాలు వెల్లడించిన పెద్దకొడపగల్ ఎస్‌హెచ్‌ఓ జి.అరుణ్ కుమార్ అంజనీ గ్రామంలో ఒంటరిగా నివసిస్తున్న 60 ఏళ్ల వృద్ధురాలు బేగరి బాలవ్వ ఇంట్లోకి 30.09.2026న రాత్రి సుమారు 10:30 గంటల సమయంలో నిందితుడు ఎగ్గడి నవీన్ కుమార్ చొరబడి ఆమెపై దాడి చేసి దోపిడీకి పాల్పడ్డాడు. ఇంట్లోని విద్యుత్ బల్బును తొలగించి, వృద్ధురాలి నోరు చేతితో మూసి, ఆమె మెడలో ఉన్న పసుపు తాడును బంగారు గొలుసుగా భావించి కత్తెరతో కత్తిరించాడు. వృద్ధురాలు ధైర్యంగా ప్రతిఘటించి నిందితుడి చేతిని కొరకడంతో పాటు అతని చేతిలోని కత్తెరను లాక్కోవడంతో నిందితుడు అక్కడి నుంచి పరారయ్యాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు పెద్దకొడపగల్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

ఎస్పీ యం. రాజేష్ చంద్ర,ఆదేశాల మేరకు..!

బాన్సువాడ డీఎస్పీ విట్టల్ రెడ్డి పర్యవేక్షణలో, బిచ్కుంద సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రవికుమార్, పెద్దకొడపగల్ ఎస్ఐ జి. అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు సీసీ కెమెరాల దృశ్యాలు, స్థానిక సమాచారం ఆధారంగా దర్యాప్తు చేపట్టారు. నిందితుడు పరారయ్యే క్రమంలో అతని టీ షర్టు ఇంటి సమీపంలోని ఇనుప కంచెకు తగిలి అక్కడే ఉండిపోవడం దర్యాప్తులో కీలక ఆధారంగా మారింది.ఈ ఆధారంతో పాటు సీసీ కెమెరాల దృశ్యాలు, స్థానికంగా సేకరించిన సమాచారాన్ని విశ్లేషించి నిందితుడిని గుర్తించారు. అనంతరం 22.10.2026న అంజనీ గేటు వద్ద నిందితుడు ఎగ్గడి నవీన్ కుమార్ (27)ను పెద్దకొడపగల్ పోలీసులు పట్టుకుని అదుపులోకి తీసుకున్నారు.కామారెడ్డి జిల్లా లింగంపేట మండలం కంచుమహల్ గ్రామానికి చెందిన ఎగ్గడి నవీన్ కుమార్ (27) హైదరాబాద్‌లో ప్రైవేట్ ఉద్యోగం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఆర్థిక ఇబ్బందుల నేపథ్యంలో అంజనీ గ్రామంలో ఒంటరిగా నివసిస్తున్న తన పెద్దమ్మ బేగరి బాలవ్వ ఇంట్లోకి చొరబడి ఆమెపై దాడి చేసి దోపిడీకి పాల్పడినట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది.నిందితుడి వద్ద నుంచి స్వాధీనం చేసుకున్న వస్తువు నిందితుడు ఉపయోగించిన



మోటార్ సైకిల్.ఈ కేసును సాంకేతిక ఆధారాలు, సీసీ కెమెరాల దృశ్యాలు, స్థానిక సమాచారం సహాయంతో ఛేదించి నిందితుడిని పట్టుకోవడంలో కృషి చేసిన పెద్దకొడపగల్ ఎస్ఐ జి. అరుణ్ కుమార్, పోలీస్ స్టేషన్ సిబ్బందిని జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, అభినందించారు. ఒంటరిగా నివసించే వృద్ధులు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు కనిపించినా, నేరాలు జరిగినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయమే లక్ష్యం: మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్

కూకట్‌పల్లి: రాబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు క్షేత్రస్థాయిలో పటిష్ఠమైన కార్యాచరణతో ముందుకు సాగాలని పార్టీ ప్రముఖులు పిలుపునిచ్చారు. శంషాబాద్‌లోని మల్లికా కన్వెన్షన్‌లో నిర్వహించిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశానికి ఉమ్మడి ఆల్విన్ కాలనీ డివిజన్ మాజీ కార్పొరేటర్ శ్రీ దొడ్ల వెంకటేష్ పార్టీ నాయకులతో కలిసి హాజరయ్యారు.ఈ సందర్భంగా సమావేశంలో ముఖ్య నాయకులు మాట్లాడుతూ.. రాబోయే ఎన్నికల్లో పార్టీ గెలుపే ధ్యేయంగా ప్రతి నాయకుడు, కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పట్టభద్రుల సమస్యలను తెలుసుకుంటూనే, కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ప్రతి గ్రామం, పట్టణం, డివిజన్ స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేస్తూ, పట్టభద్ర ఓటర్లను సమన్వయం చేసుకొని ఎన్నికలకు పక్కా ప్రణాళికతో సిద్ధం కావాలని దిశానిర్దేశం చేశారు.గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదు గడువు నవంబర్ 6 వరకు ఉన్నందున, అర్హులైన పట్టభద్రులందరూ ఓటర్లుగా నమోదు చేసుకునేలా నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. గ్రామాలు, పట్టణాల్లో పట్టభద్రులను గుర్తించి, ఆన్‌లైన్‌లో ఓటరు నమోదు ప్రక్రియపై విస్తృత అవగాహన కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మున్సిపాలిటీ పరిధిలోని వివిధ డివిజన్ల ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ పామెన భీమ్ భరత్ ను కలిసిన శంకర్ పల్లి కాంగ్రెస్ నేతలు..

శాలువాతో సత్కరించి దసరా శుభాకాంక్షలు తెలిపిన నాయకులు..

శంకర్ పల్లి: చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ, పామెన భీమ్ భరత్ ని శంకర్ పల్లి మండల కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. దసరా పండుగ సందర్భంగా ఆయనకు శాలువాతో సత్కరించి, దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో శంకర్ పల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పల్గుట్ట నర్సింలు, శంకర్ పల్లి సేవాదళ్ ఉపాధ్యక్షుడు దోసాడ పెంటారెడ్డి, చందిప్ప గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఉత్తర్పల్లి భరత్ పాల్గొన్నారు. వీరంతా కలిసి చేవెళ్ల ఇంచార్జీ పామెన భీమ్ భరత్ ను కలిసి, పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాలతో ఘనంగా సత్కరించారు. పామెన భీమ్ భరత్ మాట్లాడుతూ, శంకర్ పల్లి మండలంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని, ప్రతి గ్రామంలో పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని నాయకులకు దిశానిర్దేశం చేశారు. ఎస్సీ సెల్, సేవాదళ్, యూత్ కాంగ్రెస్ విభాగాలు సమన్వయంతో పనిచేసి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. అనంతరం పల్గుట్ట నర్సింలు మాట్లాడుతూ, పామెన భీమ్ భరత్ నాయకత్వంలో చేవెళ్ల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ రోజురోజుకూ బలపడుతోందని, ఆయన ఆశీస్సులతో శంకర్ పల్లి మండలంలో ఎస్సీ సెల్ ను మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. దసరా పండుగను పురస్కరించుకుని నియోజకవర్గ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు.దోసాడ పెంటారెడ్డి, ఉత్తర్పల్లి భరత్ మాట్లాడుతూ, భీమ్ భరత్ సహకారంతో మండలంలో యువతను, సేవాదళ్ కార్యకర్తలను పెద్ద ఎత్తున పార్టీలోకి తీసుకొస్తున్నామని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేస్తామని తెలిపారు.

వెట్టిచాకిరీ నిర్మూలనపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 22(ప్రజా జ్యోతి) 'స్వేచ్ఛా రథం' ప్రచార వాహనాన్ని జెండా ఊపి ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ వెట్టిచాకిరీ బాధితులు టోల్‌ఫ్రీ హెల్ప్‌లైన్ 080-69434343ను వినియోగించుకోవాలి వెట్టిచాకిరీ నిర్మూలనపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు.వెట్టిచాకిరీ నిర్మూలన, కార్మికుల హక్కుల పరిరక్షణ, బాధితులకు అందించే సహాయంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు రూపొందించిన 'స్వేచ్ఛా రథం' ప్రచార వాహనాన్ని గురువారం జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, వెట్టిచాకిరీ నిరోధక చట్టం అమల్లో ఉన్నప్పటికీ కొన్ని ప్రాంతాల్లో ఇటువంటి ఘటనలు వెలుగులోకి వస్తున్నాయని తెలిపారు. వెట్టిచాకిరీకి సంబంధించిన ఫిర్యాదులపై అధికారులు తక్షణమే స్పందించి, బాధితులను గుర్తించి రక్షించడంతో పాటు వారికి అవసరమైన పునరావాసం, ప్రభుత్వ సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్మికులకు తమ హక్కులపై అవగాహన కల్పించి, వెట్టిచాకిరీ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో పర్యటించే స్వేచ్ఛా రథం ద్వారా అసంఘటిత కార్మికులు, వెట్టిచాకిరీకి గురయ్యే ప్రమాదం ఉన్న వర్గాలకు అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. వ్యవసాయం, ఇటుక బట్టీలు, చేపలు, రొయ్యల పెంపకం, గనులు, క్వారీల వంటి రంగాల్లో పనిచేసే కార్మికులకు వెట్టిచాకిరీ దుష్పరిణామాలు, కార్మిక హక్కులు, ఫిర్యాదుల నమోదు విధానాలపై అవగాహన కల్పించనున్నారు.

టోల్‌ఫ్రీ హెల్ప్‌లైన్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చు

వెట్టిచాకిరీకి గురైనవారు లేదా అలాంటి ఘటనల గురించి తెలిసినవారు 080-69434343 టోల్‌ఫ్రీ హెల్ప్‌లైన్ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని అధికారులు సూచించారు. కరపత్రాలు, ఇతర సమాచార సామగ్రి ద్వారా గ్రామీణ ప్రాంతాలు, పని ప్రదేశాల్లో ఈ హెల్ప్‌లైన్ వివరాలను విస్తృతంగా ప్రచారం చేయనున్నారు. అప్పులు, ముందస్తు చెల్లింపులు లేదా బలవంతపు ఒత్తిళ్ల కారణంగా వెట్టిచాకిరీలో చిక్కుకున్న కార్మికులకు ప్రభుత్వ సహాయ వ్యవస్థలపై అవగాహన కల్పించనున్నారు.

అధికారుల ప్రతిజ్ఞ

కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ డాక్టర్ మున్నం శశికుమార్ అధికారులతో ప్రతిజ్ఞ చేయించారు. వెట్టిచాకిరీ బాధితులను గుర్తించడం, వారిని రక్షించడం, పునరావాసం కల్పించడం, వారికి న్యాయం జరిగేలా సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి మల్లికార్జున్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి దామోదర్, జిల్లా పంచాయతీ అధికారి మురళి, అంతర్జాతీయ న్యాయ సహాయ సంస్థ ప్రతినిధి ఆనంద్ కుమార్‌తో పాటు కార్మిక శాఖ, పోలీసు శాఖ, మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం, జిల్లా న్యాయ సేవల సంస్థ, మహిళా శిశు సంక్షేమ శాఖల అధికారులు పాల్గొన్నారు.



గాంధీ సమైక్య దుర్గామాత ఘనంగా నిమర్జనం



కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 22 (ప్రజా జ్యోతి)రామారెడ్డి మండల కేంద్రం లో గాంధీ యువజన సమైక్య ఆధ్వర్యంలో దుర్గామాత నిమజ్జన కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. గాంధీ యువజన సమైక్య 19 వ వార్షికోత్సవం సందర్భంగా శరన్నవ రాత్రుల ఉత్సవాలను ఉత్సవ కమిటీ ఘనంగా నిర్వహించింది. నవరాత్రులలో 9 రోజులు వివిధ రూపాల్లో అమ్మవారిని అలంకరించారు. సామూహిక కుంకుమ పూజలు,సామూహిక యజ్ఞం,సామూహిక సత్యనారాయణ పూజ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించి, చివరి రోజున అన్నదాన కార్యక్రమం,చీరల వేలం వేసి నిమజ్జన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బండి ప్రవీణ్ మూడవ వార్డు మెంబర్ పిప్పరి లింబాద్రి, గాంధీ యువజన సమైక్య యువజన సంఘం సభ్యులు తదితరులు కార్యక్రమ పర్యవేక్షణ బాధ్యతలు నిర్వహించారు. స్థానిక గురుస్వాములు, కండువా స్వాములు, కంకణ స్వాములు, బాల స్వాములు,భజన మండలి సభ్యులు, గ్రామ మహిళలు యువకులు చిన్నారులు పెద్ద సంఖ్యలో భక్తుల రాకతో ఆలయ ప్రాంగణం రద్దీగా మారింది.ఉత్సవ కమిటీ భక్తులందరు మహిళలు భక్తి గీతాలు కోలాటం అమ్మవారికి కీర్తించారు. నవరాత్రి ఉత్సవాలలో భాగంగా రైతులకు పాడి పంటలు పండి ప్రజలు సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని నిమజ్జనం చేస్తూ చివరగా కోరుకుంటు నిమజ్జన కార్యక్రమం పూర్తి చేశారు.

వరి పంటలో కంకులను కత్తిరించే పురుగు నివారణ





ఏవో భాను శ్రీ, ఏఈఓ రాకేష్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 22(ప్రజా జ్యోతి) కంకులను రాల్చే పురుగు, రెల్ల రాల్చు పురుగు నివారణకు రైతులు అప్రమత్తంగా ఉండాలి.వరి పంట కోత దశలో కంకులను కత్తిరించి నేలపై పడవేసే పురుగుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని రామారెడ్డి మండల వ్యవసాయ అధికారి భానుశ్రీ, వ్యవసాయ విస్తరణ అధికారి రాకేష్ సూచించారు.వరి పొలాల్లో కంకులు కత్తిరించబడి నేలపై పడిపోతున్నట్లు గుర్తిస్తే, ముఖ్యంగా సాయంత్రం వేళల్లో మొక్కల మొదళ్ల వద్ద, నేలపై పురుగుల ఉనికిని పరిశీలించాలని తెలిపారు.పురుగు ఉధృతిని బట్టి సరైన నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు.పురుగు నివారణకు సూచించిన పురుగుమందులు

పురుగు గుర్తింపు, ఉధృతిని బట్టి కింది మందుల్లో తగినదాన్ని ఎంపిక చేసుకోవాలి.

ఎమామెక్టిన్ బెంజోయేట్ (0.4 గ్రాములు/ లీటరు నీటికి),క్లోరాంట్రానిలిప్రోల్ 0.3 మి. లీ./లీటరు నీటికి,ప్రోపినోఫాస్ -2 మి. లీ./లీటరు నీటికి, నోవలురోన్‌ఏమమెక్టిన్ బెన్జోఏట్ -1.5 మీ. లీ/లీటరు నీటికి,రైతులు పై మందుల్లో ఏదో ఒకదానిని మాత్రమే ఉపయోగించాలని, సంబంధిత ఉత్పత్తి లేబుల్‌లో వరి పంటకు, గుర్తించిన పురుగుకు సూచించిన మోతాదును నిర్ధారించుకున్న తర్వాతే పిచికారీ చేయాలని అధికారులు సూచించారు. పంట కోత దశలో ఉన్నందున పురుగుమందుల వినియోగానికి సంబంధించి కోతకు ముందు పాటించాల్సిన విరామాన్ని తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. రైతులు తమ పొలాలను క్రమం తప్పకుండా పరిశీలిస్తూ, పురుగు లక్షణాలను గుర్తించిన వెంటనే సమీప వ్యవసాయ అధికారులను సంప్రదించి తగిన నివారణ చర్యలు చేపట్టాలని కోరారు.

ఘనంగా పండుగ సాయన్న జయంతి వేడుకలు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 22(ప్రజా జ్యోతి)తెలంగాణలో ధైర్యసాహసాలకు,ప్రజా పోరాటాలకు ప్రతీకగా నిలిచిన పండుగ సాయన్న జయంతి వేడుకలను గురువారం కామారెడ్డి జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కామారెడ్డి మున్సిపల్ చైర్మన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం పండుగ సాయన్న చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగానివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ అభివృద్ధి అధికారి నర్సయ్య, సహాయ బీసీ అభివృద్ధి అధికారి మామిండ్ల చక్రధర్ పాల్గొని పండుగ సాయన్న జీవితం, ధైర్యసాహసాలు,ప్రజల కోసం ఆయన చేసిన పోరాటాలను స్మరించుకున్నారు. పండుగ సాయన్న చరిత్రను భావితరాలకు తెలియజేస్తూ, సమాజంలో సమానత్వం, ఆత్మగౌరవం, సామాజిక చైతన్యం పెంపొందించాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా వివరించారు.

ఈ కార్యక్రమంలో గ్రంథాలయ మాజీ చైర్మన్ పున్న రాజేశ్వర్ ముదిరాజ్, మాజీ జడ్పీటీసీ నంద రమేష్ ముదిరాజ్, ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు గజ్జల భిక్షపతి ముదిరాజ్, పట్టణ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కల్ల గంగారాజం ముదిరాజ్, కౌన్సిలర్లు కల్ల గణేష్ ముదిరాజ్, భాను ప్రసాద్ ముదిరాజ్, బీసీ విద్యార్థి జిల్లా అధ్యక్షులు నీలా నాగరాజు ముదిరాజ్, ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు బట్టు విట్టల్ ముదిరాజ్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు సాప శివరాములు, బహుజన సంఘ నాయకులు కొత్తపల్లి మల్లయ్య, ఒడ్డెర ఎల్లయ్య, ఎన్జీవోఎస్ జిల్లా కార్యదర్శి నాగరాజుతో పాటు నరేష్, పవన్, సునీత, స్వామి, శాంతీష్ తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ

విజయం కోసం సమష్టిగా కృషి చేయాలి



హైదరాబాద్ : హైదరాబాద్- రంగారెడ్డి- మహబూబ్‌నగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సామ రామ్మోహన్ రెడ్డి విజయమే లక్ష్యంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని హైదరాబాద్ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. నాంపల్లిలోని రెడ్ రోజ్ గార్డెన్‌లో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ. హైదరాబాద్ పరిధిలో జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు పార్టీకి ఎంతో రాజకీయ ప్రాధాన్యత కలిగినవని తెలిపారు. ఈ ఎన్నికల్లో విజయం సాధించడం ద్వారా భవిష్యత్తులో హైదరాబాద్ పరిధిలో జరిగే ఎన్నికల్లోనూ కాంగ్రెస్ పార్టీ తన బలాన్ని నిరూపించుకునేందుకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, పార్టీ సీనియర్ నాయకుల సలహాలు, సూచనల మేరకు కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి సామ రామ్మోహన్ రెడ్డిని ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఖరారు చేసినట్లు తెలిపారు.అభ్యర్థి విజయానికి ప్రతి నాయకుడు, కార్యకర్త బాధ్యతగా పనిచేయాలని సూచించారు.నవంబర్ 6వ లోపు అర్హులైన పట్టభద్రులందరినీ ఓటర్లుగా నమోదు చేయించే ప్రక్రియను పూర్తి చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. పండుగలు ముగిసిన నేపథ్యంలో మరుసటి రోజు నుంచే పార్టీ శ్రేణులు పూర్తిస్థాయిలో క్షేత్రస్థాయి కార్యాచరణ చేపట్టాలని సూచించారు. హైదరాబాద్ పరిధిలోని నియోజకవర్గాల్లో బూత్ అధ్యక్షులు, బ్లాక్ అధ్యక్షులు, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, బూత్ స్థాయి ఏజెంట్లు సమన్వయంతో పనిచేయాలని కోరారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు, వివిధ సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగులు, ఉపాధ్యాయులు, న్యాయవాదులు తదితర అర్హులైన పట్టభద్రులను గుర్తించి ఓటర్లుగా నమోదు చేయించేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల పరిధిలో విస్తరించి ఉన్న ఈ ఎన్నికల ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు సీనియర్ నాయకులకు బాధ్యతలు అప్పగించి, పీసీసీ నాయకులతో కలిసి రోజువారీగా ఓటరు నమోదు కార్యక్రమాన్ని పర్యవేక్షించాలని సూచించారు. హైదరాబాద్ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రిగా తాను, మంత్రి అజారుద్దీన్ తదితర నాయకులు క్షేత్రస్థాయి కార్యక్రమాలను ఎప్పటికప్పుడు సమీక్షిస్తామని తెలిపారు.తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుద్యోగ యువతకు వేలాది ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. వివిధ శాఖల ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కూడా ప్రభుత్వం చర్యలు తీసుకుందని పేర్కొన్నారు. ప్రభుత్వ విజయాలను పట్టభద్రులకు వివరించడంతో పాటు, వారి సమస్యలను తెలుసుకుని పార్టీకి మద్దతు కూడగట్టాలని నాయకులకు సూచించారు.

నాలుగు రోజుల్లోనే రూ.755 కోట్ల 14 లక్షల విలువైన మద్యం



హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రంలో దసరా పండుగ సందర్భంగా మద్యం అమ్మకాలు భారీగా నమోదయ్యాయి. పండుగకు ముందు నాలుగు రోజుల్లోనే మొత్తం రూ.755 కోట్ల 14 లక్షల విలువైన మద్యం విక్రయాలు జరిగాయని ఎక్సైజ్ శాఖ అధికారులు వెల్లడించారు. ఈ లెక్కలు రాష్ట్రంలో మద్యం వినియోగం పెరుగుదలను, తద్వారా ప్రభుత్వానికి గణనీయమైన ఆదాయాన్ని సూచిస్తున్నాయి. ముఖ్యంగా దసరా పండుగకు ముందురోజు, అక్టోబర్ 19న, మద్యం అమ్మకాలు అత్యధిక స్థాయికి చేరుకున్నాయి. ఆ ఒక్క రోజులోనే ఏకంగా రూ.303 కోట్ల 40 లక్షల విలువైన మద్యం అమ్ముడుపోయింది. పండుగకు ముందు ఈ అమ్మకాలు పెరగడం సాధారణంగా జరిగే పరిణామమే అయినప్పటికీ, ఈసారి నమోదైన సంఖ్యలు గత రికార్డులను అధిగమించాయి. అమ్మకాల వివరాలను పరిశీలిస్తే, అక్టోబర్ 14న రూ.102 కోట్ల 17 లక్షల విలువైన మద్యం విక్రయాలు జరిగాయి. అక్టోబర్ 15న మద్యం డిపోలకు సెలవు కావడంతో అమ్మకాలు నమోదు కాలేదు. తిరిగి అక్టోబర్ 16న రూ.126 కోట్ల 32 లక్షలు, అక్టోబర్ 17న రూ.223 కోట్ల 25 లక్షల విలువైన మద్యం అమ్ముడైంది. అక్టోబర్ 18న ఆదివారం సెలవు కావడంతో అమ్మకాలు తగ్గగా, అక్టోబర్ 19న అత్యధికంగా రూ.303 కోట్ల 40 లక్షల విక్రయాలు జరిగాయి. ఈ నాలుగు పనిదినాల్లో మొత్తం రూ.755 కోట్ల 14 లక్షల అమ్మకాలు నమోదయ్యాయి.విక్రయించిన మద్యం రకాలలో, ఈ నాలుగు రోజుల్లో 6,83,000 కేసుల హార్డ్ లిక్కర్ అమ్ముడైంది. బీరు విక్రయాలు మరింత ఎక్కువగా, 10,44,000 కేసులకు చేరుకున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో సాధారణంగానే బీరు వినియోగం అధికంగా ఉంటుందని ఈ గణాంకాలు మరోసారి ధృవీకరించాయి. అక్టోబర్ 19 వరకు మొత్తం అక్టోబర్ నెలలో రూ.2,055 కోట్ల విలువైన మద్యం అమ్ముడైంది. గత నెలలతో పోలిస్తే, సెప్టెంబర్ నెలలో రూ.3,209 కోట్లు, ఆగస్టు నెలలో రూ.3,482 కోట్ల విలువైన మద్యం విక్రయాలు జరిగాయి. దసరా పండుగ కారణంగా అక్టోబర్ నెలలో కూడా అమ్మకాలు భారీగానే నమోదయ్యే అవకాశం ఉందని ఎక్సైజ్ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. గత దసరా పండుగతో పోలిస్తే ఈసారి అమ్మకాలు పెరిగాయి. గత దసరా సమయంలో నాలుగు రోజుల్లో రూ.698 కోట్ల విలువైన మద్యం అమ్ముడవగా, ఈసారి రూ.755 కోట్ల 14 లక్షలకు చేరుకోవడం గణనీయమైన వృద్ధిని సూచిస్తుంది.రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 2,620 వైన్ షాపులు, సుమారు 1,200 బార్ అండ్ రెస్టారెంట్లు, పబ్బులు, క్లబ్బుల ద్వారా ఈ మద్యం విక్రయాలు జరుగుతాయి. ఈ మద్యం మొత్తం తెలంగాణలో ఉన్న 17 మద్యం డిపోల నుంచి సరఫరా అవుతుంది. ఎక్సైజ్ శాఖ ద్వారా లభించే ఆదాయం రాష్ట్ర ప్రభుత్వానికి అత్యంత ముఖ్యమైన వనరులలో ఒకటి. సంక్షేమ కార్యక్రమాలకు, ఇతర ప్రభుత్వ ప్రయోజిత పథకాలకు నిధులు సమకూర్చడంలో మద్యం అమ్మకాల ద్వారా వచ్చే ఆదాయం కీలక పాత్ర పోషిస్తుంది. రిజిస్ట్రేషన్ స్టాంప్స్ శాఖ తర్వాత అత్యధిక ఆదాయాన్ని సమకూర్చే శాఖగా ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్ నిలుస్తుంది. ఈ కారణంగానే ప్రభుత్వాలు మద్యం అమ్మకాలపై ప్రత్యేక దృష్టి సారిస్తుంటాయి. ఈ పండుగ సీజన్ అమ్మకాలు ప్రభుత్వానికి ఆశించిన స్థాయిలో ఆదాయాన్ని సమకూర్చినట్లు తెలుస్తోంది.

నకిలీ నంబర్ ప్లేట్.. లైసెన్స్ లేని డ్రైవర్

హైదరాబాద్ : మేడ్చల్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరింగింది. బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని వరంగల్ హైవే పిల్లర్ నంబర్ 57 వద్ద ఉదయం సుమారు 6:30 గంటలకు ఓ ఫార్చ్యూనర్ కారు ముందు వెళ్తున్న ఓ వాహనాన్ని వేగంగా వచ్చి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ముందు వెళ్తున్న కారులో ప్రయాణిస్తున్న భార్యభర్తలకు తీవ్ర గాయాలు కావడంతో గమనించిన స్థానికులు వెంటనే వారిని హాస్పిటల్‌కు తరలించారు. అనంతరం పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో అక్కడికి చేరుకున్న పోలీసులు ప్రమాదానికి కారణమైన యువకుడిని అరెస్ట్ చేశారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సివిల్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న సాయిశివ (30), తన భార్య మేఘన (28)తో కలిసి ూ08 ఇఖీ 7435 నంబరు గల ఐ10 కారులో ఎల్‌బీ నగర్ నుంచి వరంగల్ జిల్లా నర్సంపేట వైపు బయలుదేరారు. వీరి కారు పీర్జాదీగూడ హైవే పిల్లర్ నంబర్ 57 సమీపానికి చేరుకోగానే, వెనుక నుంచి అతివేగంగా వచ్చిన టయోటా ఫార్చ్యూనర్ కారు బలంగా ఢీకొట్టింది. ఈ ధాటికి ముందున్న ఐ10 కారు పల్టీ కొట్టింది. అనంతరం ఫార్చ్యూనర్ కారు ముందుకు వెళ్లి విద్యుత్ స్తంభాన్ని సైతం ఢీకొట్టి ఆగింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన సాయిశివ, మేఘన దంపతులను చికిత్స నిమిత్తం చైతన్యపురిలోని ఓజోన్ ఆసుపత్రికి తరలించారు.ఫార్చ్యూనర్ కారు నడిపిన వ్యక్తిని నారపల్లికి చెందిన మంగీలాల్ కుమారుడైన 19 ఏళ్ల అకున్ సబర్వాల్‌గా గుర్తించారు. సదరు వ్యక్తి మద్యం సేవించి ఉన్నట్లు అనుమానం వ్యక్తమైంది. అంతేకాకుండా, డ్రైవింగ్ లైసెన్స్ గురించి ఆరా తీయగా తన వద్ద లైసెన్స్ లేదని తెలిపినట్లు బాధితుడు ఫిర్యాదులో పేర్కొన్నారు. ప్రమాదానికి కారణమైన ఫార్చ్యూనర్ కారుకు అమర్చిన నంబర్ ప్లేట్ కూడా నకిలీదిగా పోలీసులు గుర్తించారు.బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు భారతీయ న్యాయ సంహిత (ఃఖూ) సెక్షన్లు 281, 125(జీ) తో పాటు మోటారు వాహనాల చట్టం (ఓఎ ంఞఐ) లోని సెక్షన్లు 181, 185(జీ), 183, 184, 185, 179(1), 179(2), 80(ం), 50, 51 కింద ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు పోలీసులు. డ్రైవింగ్ లైసెన్స్ లేదని తెలిసి కూడా వాహనం నడపడానికి అనుమతించినందుకు వాహన యజమాని మంగీలాల్‌పై కూడా ఓఎ ంఞఐ సెక్షన్ 180 కింద కేసు నమోదు చేశారు.మద్యం తాగి వాహనాలు నడపడం, అతివేగం, నిర్లక్ష్యపు డ్రైవింగ్, నకిలీ నంబర్ ప్లేట్లు వాడటం చట్టరీత్యా తీవ్రమైన నేరాలని పోలీసులు తెలిపారు. అలాగే డ్రైవింగ్ లైసెన్స్ లేనివారికి వాహనాలు ఇచ్చే యజమానులపై కూడా కఠిన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించడంతో పాటు వాహనాలకు సంబంధించిన సరైన పత్రాలను ఎల్లప్పుడూ కలిగి ఉండాలని సూచించారు

కొడంగల్ ఆలయ నిర్మాణ పనులు పరిశీలించిన సీఎం రేవంత్

వికారాబాద్ వికారాబాద్ జిల్లా కొడంగల్లోని ప్రసిద్ధి చెందిన శ్రీ మహాలక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవస్థానం పునర్నిర్మాణ పనులను ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పరిశీలించారు. పేదల తిరుపతిగా ప్రసిద్ధి చెందిన ఈ ఆలయాన్ని అత్యంత వైభవంగా తీర్చిదిద్దే పనులు కొనసాగుతున్నాయి. ఆలయ పునర్నిర్మాణ పనులకు సంబంధించి అధికారులకు పలు సూచనలు చేశారు. అంతకుముందు ముఖ్యమంత్రి బాలాలయంలో శ్రీ వెంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు.

పేదల పక్షాన నిలిచిన ప్రజా నాయకుడు పండుగ సాయన్న

కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్ : నిజాం కాలంలో పెత్తందార్ల అన్యాయాలకు, దొరల దోపిడీకి వ్యతిరేకంగా పోరాడి ఎంతో మంది పేదలకు అండగా నిలిచిన నిలిచిన మహనీయుడు పండుగ సాయన్న అని కలెక్టర్ చిత్రా మిశ్రా పేర్కొన్నారు. గురువారం నూతన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ఐడీఓసీ లో పండుగ సాయన్న జయంతి కార్యక్రమాన్ని బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్, డీఆర్వో స్వామి, బీసీ సంక్షేమ శాఖ అధికారి అనిల్ ప్రకాష్, ఇతర అధికారులు, ముదిరాజ్ సంఘం నాయకులు సాయన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్‌మాట్లాడుతూ. సొంతంగా సైన్యం ఏర్పాటు చేసుకొని దోపిడీ చేస్తున్న దొరలకు వ్యతిరేకంగా పోరాటం చేశారన్నారు. సమాజంలోని అణగారిన వర్గాలకు అండగా నిలిచారని పేర్కొన్నారు.

దేవనకొండ వైసిపి ఎంపీపీ అభ్యర్థిగా కప్పట్రాళ్ల దివాకర్ నాయుడు నామినేషన్..

ఘనంగా సత్కరించిన పార్టీ శ్రేణులు

దేవనకొండ: దేవనకొండ మండల పరిషత్ అధ్యక్షులు (ఎంపీపీ) అభ్యర్థిగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున కప్పట్రాళ్ల దివాకర్ నాయుడు గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో అట్టహాసంగా నామినేషన్ దాఖలు చేశారు.?నామినేషన్ కార్యక్రమం విజయవంతం కావడంతో పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు దివాకర్ నాయుడికి అభినందనలు తెలుపుతూ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయనను పూలమాలలు, శాలువలతో ఘనంగా సత్కరించి తమ పూర్తి మద్దతు ప్రకటించారు.?ఈ సందర్భంగా దివాకర్ నాయుడు మాట్లాడుతూ.. దేవనకొండ మండలంలో వైఎస్సార్‌సీపీకి, తమ కుటుంబానికి ప్రజల్లో మంచి గుర్తింపు ఉందని, ప్రజల ఆదరణతో ఈ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. నియోజకవర్గ నాయకుల సహకారంతో మండల సమగ్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కిట్టు వైసిపి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

జనరిక్ మందులపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలి

-కట్టమూరి సుబ్బారావు

అనారోగ్యంతో ఆసుపత్రి పాలైతే పేషెంట్ జబ్బు వల్ల కాకుండా మందుల బిల్లుకు భయపడే పరిస్థితి పోవాలంటే జనరిక్ మందులపై ప్రజల్లో విస్తృతమైన అవగాహన కల్పించాలని వారధి ట్రస్ట్ చైర్మన్ కట్టమూరి సుబ్బారావు తెలిపారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ట్రస్టీ రవీంద్ర విక్రమ్ తో కలిసి ఆయన మాట్లాడుతూ డాక్టర్లు రాసే మందుల చీటీలోని కార్పొరేట్ మందుల కంటే అత్యంత తక్కువ ధరలో అవే రకమైన మందులను అందించే జనరిక్ ఔషధాలపై ప్రజల్లో అవగాహన కల్పించనున్నట్లు ఆయన తెలిపారు. డాక్టర్లు తమ ప్రిస్క్రిప్షన్ లో కార్పొరేట్ మందుల పేర్లు రాయవద్దని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సూచిస్తున్నా కూడా అలా జరగక పోవడం వల్ల పేషెంట్లు మందుల కోసం అత్యధిక డబ్బులను వెచ్చించాల్సి వస్తుందని, కార్పొరేట్ మందులతో పోలిస్తే అత్యంత తక్కువ ధరలో అదే మందును అందిస్తున్న జనరిక్ మందుల పట్ల ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యంగా ఇకముందు వారధి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా బ్రాండెడ్, కార్పొరేట్ మందులకు, జనరిక్ మందుల మధ్య ధరల వ్యత్యాసాలను ఆయన వివరించారు.

మెడికవర్ ఆసుపత్రిలో రోగి మృతి ఘటన

సోషల్ మీడియాలో అవాస్తవాల ప్రచారం.. స్పందించిన యాజమాన్యం

సికింద్రాబాద్. సికింద్రాబాద్ మెడికవర్ ఆసుపత్రిలో రోగి మృతి ఘటనపై స్పందించిన యాజమాన్యం, తప్పుడు ప్రచారంపై సమగ్ర విచారణకు డీజీపీని కోరనున్నట్లు వెల్లడించింది. హాస్పటల్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో హాస్పిటల్స్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ అనిల్ కృష్ణ మాట్లాడుతూ యువ రోగి మృతి పట్ల విషాదం వ్యక్తం చేస్తూ వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. రోగి వచ్చినప్పటి పరిస్థితితో పాటు చికిత్స విధానం గురించి చెబుతూ వైద్యులు అవసరమైన చికిత్సలు మాత్రమే అందచేయడం జరిగిందని వివరించారు. ఈ ఘటనకు సంబంధించి కొన్ని వేదికల్లో వాస్తవాలకు విరుద్ధమైన సమాచారం ప్రచారం అవుతున్న నేపథ్యంలో ప్రజలకు సరైన వివరాలు తెలియాల్సిన అవసరం ఉందని ఈ సమావేశం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. రోగి బయటి డయాగ్నస్టిక్ సెంటర్‌లో చేయించుకున్న సీటీ స్కాన్‌తో ఆసుపత్రికి వచ్చారని, ఆ నివేదికలో సుమారు 16ఖ్ 17ఖ్ 20 మిల్లీమీటర్ల పరిమాణంలో కిడ్నీ రాయి ఉన్నట్లు, అది మూత్ర ప్రవాహానికి అడ్డంకిగా మారడంతో మూత్రపిండంలో వాపు ఏర్పడినట్లు వెల్లడైందని ఆ పరిమాణంలో ఉన్న రాయిని తొలగించడానికి శస్త్ర చికిత్స తప్పనిసరి అని అందుకే శస్త్ర చికిత్స చేసి తొలగించడం జరిగిందని చెప్పారు. కానీ 1ఎంఎం, 2ఎంఎం అని రాయి అని సోషల్ మీడియాలో అవాస్తవాలు ప్రచారం చేసారని అన్నారు. కొంతమంది వ్యక్తులు మెడికవర్ హాస్పిటల్ కు ఒక రాజకీయ పార్టీ నేతకు సంబంధం అంతకడుతూ తమ సంస్థ ప్రతిష్టకు భంగం కలిగించే ప్రయత్నం చేసారని వారిపైన చట్ట రిత్యా చర్యలు తీసుకోవాలని కోరడంతో పాటు పరువు నష్టం దావా కూడా వేయనున్నట్లు వెల్లడించారు.

అర్హులైన గ్రాడ్యుయేట్లు ఓటర్లుగా నమోదు చేసుకోవాలి: తలసాని శ్రీనివాస్ యాదవ్

సికింద్రాబాద్ : త్వరలో జరగనున్న గ్రాడ్యుయేట్ ఎన్నికల నేపథ్యంలో అర్హులైన పట్టభద్రులు ఓటర్లుగా నమోదు చేసుకునేలా బీఆర్ఎస్ పార్టీ నాయకులు విస్తృత అవగాహన కల్పించాలని మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పిలుపునిచ్చారు. గురువారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సనత్ నగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ముఖ్య నాయకులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నవంబర్ 6వ తేదీ వరకు గ్రాడ్యుయేట్లు ఓటర్లుగా నమోదు చేసుకునేందుకు అవకాశం ఉందని తెలిపారు. కాలనీలు, బస్తీలతో సంబంధం లేకుండా అర్హులైన పట్టభద్రులను గుర్తించి, ఓటరు నమోదుకు ప్రోత్సహించాలని సూచించారు. ఎన్నికల కమిషన్ బాధ్యతగా వ్యవహరించి నమోదు ప్రక్రియపై విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించిన పార్టీ నాయకులను తలసాని అభినందించారు.

హోసూర్ గ్రామం లో కూటమి తరఫున బిజెపి బ్రహ్మయ్య నామినేషన్ దాఖలు

పత్తికొండ : పత్తికొండ మండల పరిధిలోని హోసూర్ గ్రామంలో ఎంపీటీసీ స్థానానికి నామినేషన్ల పర్వం జోరుగా సాగుతోంది. ఇందులో భాగంగా, హోసూర్ గ్రామం నుండి కూటమి ప్రభుత్వం తరపున ఎంపీటీసీ-1 అభ్యర్థిగా బిజెపి బ్రహ్మయ్య అధికారికంగా తన నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు.ఈ నామినేషన్ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ మద్దతు తెలియజేశారు.

డంపింగ్ యార్డ్ విముక్తి కోసం

ఈటెల యాక్షన్ ప్లాన్... 27 నుంచి పాదయాత్ర

హైదరాబాద్ : జవహర్‌నగర్ డంపింగ్ యార్డును మరో ప్రాంతానికి తరలించాలని డిమాండ్ చేస్తూ మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ పాదయాత్ర చేపట్టనున్నారు. ఈనెల 23న డంపింగ్ యార్డు బాధితులతో.. 25న మేధావులు, పర్యావరణ వేత్తలతో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించనున్నారు. ఏళ్లుగా కొనసాగుతున్న దుర్వాసన, గాలి–నీటి కాలుష్యం, చెత్త నిల్వలు, మిథేన్ ఉద్గారాలపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రత్యామ్నాయ చెత్త నిర్వహణ కేంద్రాలు, పర్యావరణ పరిరక్షణ చర్యలు, ప్రజారోగ్య భద్రతపై ప్రభుత్వం స్పష్టమైన ప్రణాళిక ప్రకటించాలన్న డిమాండ్ ఈ పాదయాత్రతో మరింత బలపడే అవకాశం ఉంది. హైదరాబాద్‌లో జవహర్‌నగర్ డంపింగ్ యార్డు తరలింపుపై పోరాటాన్ని మరింత ఉద్ధృతం చేసేందుకు బీజేపీ సీనియర్ నేత, మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ రెడీ అయ్యారు. ఏళ్ల తరబడి దుర్వాసన, కాలుష్యం, ఇతర సమస్యలతో ఇబ్బందులు పడుతున్న స్థానిక ప్రజలకు మద్దతుగా ఈ నెల 27వ తేదీ నుంచి పాదయాత్ర చేపట్టనున్నట్లు ప్రకటించారు. డంపింగ్ యార్డును అక్కడి నుంచి మరో ప్రాంతానికి తరలించాలన్న డిమాండ్‌తో ఈ పాదయాత్ర కొనసాగనుంది. ఈ సమస్యపై ప్రజల్లో అవగాహన పెంచడంతో పాటు రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడమే లక్ష్యంగా ఎంపీ ఈటల రాజేందర్ అడుగులు వేస్తున్నారు. జవహర్‌నగర్ డంపింగ్ యార్డు సమస్యపై కార్యాచరణ రూపొందించేందుకు ఈటల రాజేందర్ ముందుగా బాధితులతో సమావేశం కానున్నారు. ఈ నెల 23వ తేదీన స్థానిక ప్రజలతో సమావేశమై వారి సమస్యలు, అభిప్రాయాలను ఈటల తెలుసుకోనున్నారు. ఆ తర్వాత ఈ నెల 25వ తేదీన డంపింగ్ యార్డు ప్రాంతంలోనే మేధావులు, పర్యావరణవేత్తలు, బాధితులతో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. డంపింగ్ యార్డు నుంచి వెలువడుతున్న మిథేన్ వాయువు, పరిసర ప్రాంతాల్లో కాలుష్యం, ప్రజలు ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యలపై ఈ సమావేశాల్లో చర్చించే అవకాశం ఉంది. స్థానికుల అభిప్రాయాలు, నిపుణుల సూచనల ఆధారంగా పాదయాత్ర రూట్ మ్యాప్, ఇతర వివరాలను



ప్రకటించనున్నారు. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు సమస్యకు శాశ్వత పరిష్కారం అవసరమని ఈటల రాజేందర్ పేర్కొన్నారు.

జవహర్‌నగర్ డంపింగ్ యార్డు సమస్య కొత్తదేమీ కాదు. హైదరాబాద్ నగరంలో రోజూ ఉత్పత్తి అయ్యే చెత్తలో గణనీయమైన భాగాన్ని ఇక్కడికి తరలిస్తున్నారు. చెత్త నిల్వలు పెరిగిపోవడం, వ్యర్థాల నిర్వహణ, దుర్వాసన, గాలి–నీటి కాలుష్యంపై చుట్టుపక్కల నివాస ప్రాంతాల ప్రజలు చాలాకాలంగా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. డంపింగ్ యార్డు ప్రభావం జవహర్‌నగర్‌కే పరిమితం కాకుండా దమ్మాయిగూడ, నాగారం వంటి పరిసర ప్రాంతాలపైనా పడుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో వ్యర్థాల నుంచి వెలువడే కలుషిత ద్రవాలు, భూగర్భ జలాల నాణ్యతపై ఆందోళనలు వ్యక్తం అవుతున్నాయి. దుర్వాసన కారణంగా రోజువారీ జీవనం ఇబ్బందిగా మారుతోందని, కాలుష్య సమస్యకు అధికారులు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజలు కోరుతున్నారు. ఈ నేపథ్యంలో డంపింగ్ యార్డును మరో ప్రాంతానికి తరలించాలన్న డిమాండ్‌ను ఈటల రాజేందర్ తన పాదయాత్ర ప్రధాన అంశంగా తీసుకున్నారు. అయితే తరలింపు సాధ్యాసాధ్యాలు, ప్రత్యామ్నాయ ప్రాంతం ఎంపిక, చెత్త నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లు వంటి అంశాలపై ప్రభుత్వం స్పష్టమైన ప్రణాళిక ప్రకటించాల్సి ఉంది. జవహర్‌నగర్ డంపింగ్ యార్డు చర్చలోకి రావడానికి మరో ప్రధాన కారణం అక్కడి నుంచి వెలువడుతున్న మిథేన్ వాయు ఉద్గారాలపై వచ్చిన పరిశోధన నివేదికలుగా పేర్కొంటున్నారు. యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియా, లాస్ ఏంజెల్స్ (యూసీఎల్ఏ)కు సంబంధించిన 'స్టాప్ మిథేన్ ప్రాజెక్ట్' పరిశోధనలో జవహర్‌నగర్ డంపింగ్ యార్డు నుంచి అధిక మోతాదులో మిథేన్ విడుదలవుతున్నట్లు అంచనా వేసినట్లు ప్రచురిత కథనాలు వెల్లడించాయి.

ఆ నివేదికకు సంబంధించిన వివరాల ప్రకారం.. ఇక్కడ గంటకు సుమారు 5.9 టన్నుల మిథేన్ విడుదలవుతున్నట్లు అంచనా వేస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా పరిశీలించిన డంపింగ్ యార్డుల్లో జవహర్‌నగర్ నాలుగో స్థానంలో ఉన్నట్లు కూడా ఆ కథనాలు పేర్కొన్నాయి. మిథేన్ ఒక శక్తిమంతమైన గ్రీన్‌హౌస్ వాయువు. వాతావరణ మార్పులను వేగవంతం చేయడంలో దీనికి కీలక పాత్ర ఉంది. చెత్త కుళ్లిపోయే సమయంలో వెలువడే మిథేన్‌ను సమర్థంగా సేకరించడం, నియంత్రించడం, వ్యర్థాలను శాస్త్రీయంగా నిర్వహించడం పర్యావరణ పరిరక్షణలో ముఖ్యమైన చర్యలుగా ఉన్నాయి. డంపింగ్ యార్డు నుంచి వెలువడే వాయువులపై నిరంతర పర్యవేక్షణ, ప్రజలకు అందుబాటులో ఉండే కాలుష్య నివేదికలు అవసరమనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.జవహర్‌నగర్ డంపింగ్ యార్డు విస్తీర్ణం సుమారు 393.54 ఎకరాలుగా.. ఇక్కడ 1994 నుంచి చెత్తను డంప్ చేస్తున్నట్లు అందిన వివరాలు సూచిస్తున్నాయి. ప్రారంభంలో రోజుకు 2,500 నుంచి 3 వేల టన్నుల చెత్త వచ్చేదని.. ప్రస్తుతం ఆ పరిమాణం 8 వేల నుంచి 10 వేల టన్నుల వరకు చేరినట్లు కొన్ని నివేదికలు పేర్కొన్నాయి. ఇక్కడ సుమారు 1.4 కోట్ల టన్నుల పాత చెత్త పేరుకుపోయినట్లు కూడా ప్రచురిత కథనాల్లో ప్రస్తావించారు. చెత్త నిల్వల ఎత్తు సముద్ర మట్టానికి 614 మీటర్లకు చేరిందని.. ఇది గోల్కొండ కోట ఎత్తును మించిందని ఆ కథనాలు పేర్కొన్నాయి.

సొంత పార్టీ గెలుపుపై అపనమ్మకం?

హైదరాబాద్ : ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన మహా గర్జన భారీ బహిరంగ సభ వేదిక ఆకస్మికంగా హైదరాబాద్ నుంచి నవంబర్ 1న ఢిల్లీలోని చారిత్రాత్మక రామ్‌లీలా మైదానానికి మారింది. తొలత ఈ జాతీయ స్థాయి శక్తి ప్రదర్శనను తెలంగాణ రాజధాని హైదరాబాద్ వేదికగా నిర్వహించాలని భావించి నప్పటికీ, అనూహ్యంగా వ్యూహాన్ని మార్చుకుని జాతీయ రాజధాని వైపు కాంగ్రెస్ అగ్రనాయకత్వం అడుగులు వేసింది. దీంతో తెలంగాణలోని గ్రామస్థాయి సర్పంచ్‌ల నుంచి శాసనసభ్యులు, ఎంపీలు , మంత్రుల దాకా అధికార యంత్రాంగం, పార్టీ కేడర్ అంతా హస్తిన బాట పట్టాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ భారీ తరలింపు బాధ్యతను ఏఐసీసీ నేరుగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్ భుజస్కంధాలపై మోపడం రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది.ముందుగా అనుకున్నట్లుగా హైదరాబాద్‌లో ఈ సభను నిర్వహించకుండా చివరి నిమిషంలో వెనక్కి తగ్గడం వెనుక బలమైన రాజకీయ, ఆత్మరక్షణ కారణాలు ఉన్నాయనే ప్రచారం జోరందుకుంది. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ పూర్తి మెజారిటీతో అధికారంలో ఉన్న తరుణంలో.. స్వయంగా తమ సొంత పాలన సాగుతున్న రాజధానిలోనే జాతీయ స్థాయి నిరసన లేదా ఆందోళన సభను నిర్వహిస్తే, అది విపక్షాలకు బలమైన రాజకీయ అస్త్రంగా మారే ప్రమాదం ఉందనే అభిప్రాయం వ్యక్తమైంది. "అధికారంలో ఉండి కూడా హైదరాబాద్‌లో సభ పెడుతున్నారంటే మీ ప్రభుత్వ గెలుపుపై మీకే నమ్మకం లేదా?" అని బీఆర్ఎస్, బీజేపీలు ప్రశ్నించే అవకాశం ఉందనే ఉద్దేశంతోనే కాంగ్రెస్ అధిష్టానం ఈ వెనకడుగు వేసినట్లు విశ్లేషకులు భావిస్తున్నారు.మరోవైపు, తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటై మూడేళ్లు గడుస్తున్న సమయంలో క్షేత్రస్థాయిలో రైతుల ఎల్ నినో నష్టపరిహారం, పవర్ ట్రూ-అప్ ఛార్జీల వడ్డన , మూసీ ప్రక్షాళన వంటి అంశాలపై ప్రజల నుంచి వ్యక్తమవుతున్న అసంతృప్తి కూడా ఈ నిర్ణయంపై ప్రభావం చూపినట్లు తెలుస్తోంది. హైదరాబాద్‌లో సభ పెడితే జనసమీకరణలో ఏమాత్రం లోటుపాట్లు జరిగినా, లేదా ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకత



ఉందని విపక్షాలు ట్రోల్ చేసినా అది పీసీసీ విజయంపైనే పెను సందేహాలను రేకెత్తిస్తుంది. అందుకే, అధికారంలో ఉన్న సొంత గడ్డపై ఎలాంటి రిస్క్ తీసుకోకుండా సభను నేరుగా కేంద్రంపై ఒత్తిడి పెంచేందుకు ఢిల్లీకి తరలించడమే సురక్షితమైన మార్గమని భావించారు. ఢిల్లీ రామ్‌లీలా మైదాన్‌లో జరగనున్న ఈ మహా గర్జన కు ఇండియా కూటమి భాగస్వామ్య పక్షాలను సైతం సమీకరిస్తుండటంతో, దీని ప్రాధాన్యత జాతీయ స్థాయికి చేరింది. కేంద్రంలోని మోదీ ప్రభుత్వ విధానాలు, దర్యాప్తు సంస్థల దుర్వినియోగం , నిరుద్యోగం వంటి అంశాలపై ఏఐసీసీ సమరశంఖం పూరిస్తోంది. ఈ క్రమంలోనే దక్షణాది నుంచి ముఖ్యంగా కాంగ్రెస్ అధికారంలో ఉన్న తెలంగాణ నుంచి భారీ ఎత్తున జనసమీకరణ చేసి ఢిల్లీ పీఠాన్ని కదిలించాలని రేవంత్ రెడ్డి సర్కార్‌పై ఏఐసీసీ భారం మోపింది. తెలంగాణ కాంగ్రెస్ కేడర్‌ను హస్తినకు తరలించే బాధ్యతను పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. రాష్ట్రం నుంచి ప్రతి నియోజకవర్గం నుంచి ప్రత్యేక రైళ్లు, బస్సులు ఏర్పాటు చేసి పదివేల మందికి పైగా ద్వితీయ శ్రేణి నేతలు, సర్పంచ్‌లు, కౌన్సిలర్లను ఢిల్లీకి తరలించేందుకు రూట్ మ్యాప్ సిద్ధం చేశారు. మంత్రులు, సీనియర్ ఎమ్మెల్యేలు కచ్చితంగా తమ అనుచరగణంతో ఢిల్లీలో హాజరవ్వాలని ఇప్పటికే అంతర్గత ఆదేశాలు జారీ అయ్యాయి. దీనివల్ల హైదరాబాద్‌లో నిర్వహించాల్సిన భారాన్ని ఢిల్లీ తరలింపు ద్వారా భుజాన వేసుకున్నట్లయింది హైదరాబాద్ సభ రద్దు వెనుక సొంత ప్రభుత్వ ప్రతిష్టను కాపాడుకునే డిఫెన్సివ్ వ్యూహం ఉన్నప్పటికీ, ఢిల్లీలో జాతీయ స్థాయి పవర్ షో ద్వారా రేవంత్ రెడ్డి సర్కార్ తన పట్టును అధిష్టానానికి నిరూపించుకోవడానికి ఇది ఒక అవకాశంగా మారింది. సొంత రాజధానిలో సభ పెట్టి ఉంటే వచ్చే విమర్శల నుంచి తప్పించుకున్న కాంగ్రెస్, ఇప్పుడు హస్తినలో ఏ స్థాయిలో జన సమీకరణ చేసి తన శక్తియుక్తులను నిరూపించుకుంటుందో నవంబర్ 1 నాటి మహా గర్జన స్పష్టం చేయనుంది.

మహానగరాల్లో భారీగా పెరుగుతున్న అద్దెలు

హైదరాబాద్ : దేశంలోని ప్రముఖ ఐటీ, వాణిజ్య మహానగరాలైన హైదరాబాద్, బెంగళూరు తదితర ప్రాంతాల్లో నివసిస్తున్న ఉద్యోగులు, వలస కుటుంబాలకు అద్దె ఇళ్ల నిర్వహణ ఓ పెద్ద పీడకలగా మారుతోంది. కరోనా అనంతరం వర్క్ ఫ్రమ్ హోమ్ నిబంధనలు తొలగిపోయి, దాదాపు అన్ని ప్రైవేట్, ఐటీ కంపెనీలు వర్క్ ఫ్రమ్ ఆఫీస్ ను తప్పనిసరి చేయడంతో ఒక్కసారిగా అద్దె ఇళ్లకు డిమాండ్ విపరీతంగా పెరిగింది. ఇదే అవకాశంగా భావించిన ఇంటి యజమానులు అడ్డగోలుగా అద్దెలు పెంచేయడమే కాకుండా, సెక్యూరిటీ డిపాజిట్ల పేరుతో భారీగా నిధులు దండుకుంటున్నారు. హైదరాబాద్‌లోని గచ్చిబౌలి, కొండాపూర్, మాదాపూర్, తెల్లాపూర్ వంటి ఐటీ కారిడార్లలో సాధారణ ఫ్లాట్లకు కూడా గతంలో కంటే 30 నుంచి 50 శాతం వరకు అద్దెలు పెంచేశారు. ఇక బెంగళూరు పరిస్థితి మరింత దారుణంగా మారింది. అక్కడ రెండు లేదా మూడు నెలల అద్దెను డిపాజిట్‌గా తీసుకోవడానికి బదులుగా, ఏకంగా 6 నుంచి 10 నెలల అద్దెను ముందస్తు అడ్వాన్స్ లేదా సెక్యూరిటీ డిపాజిట్



గా చెల్లించాలని యజమానులు నిబంధనలు విధిస్తున్నారు. ఒక్క ఇల్లు అద్దెకు తీసుకోవాలం టేనే లక్షల్లో అడ్వాన్స్ సొమ్ము సిద్ధం చేసుకోవాల్సి రావడం సగటు మధ్యతరగతి ఐటీ ఉద్యోగి బడ్జెట్‌ను తలకిందులు చేస్తోంది.కేవలం డిపాజిట్లు మాత్రమే కాకుండా, ఖాళీ చేసి వెళ్లే సమయంలో ఇంటి యజమానులు చేసే మెయింటెనెన్స్ కోతలు, డిపాజిట్ సొమ్మును తిరిగి ఇవ్వకుండా వేధించే ఘటనలు నిత్యకృత్యమయ్యాయి. చిన్నచిన్న కారణాలు చూపిస్తూ డిపాజిట్‌లో సగానికి పైగా సొమ్మును కట్ చేసుకోవడం, పెయింటింగ్, గీతలు పడ్డాయంటూ వేలల్లో కోతలు విధించడంపై సోషల్ మీడియా వేదికగా అద్దెదారులు తమ ఆవేదనను వెళ్లగక్కుతున్నారు. ప్రభుత్వాలు తగిన అద్దె నియంత్రణ చట్టాలను పకడ్బందీగా అమలు చేయకపోవడం వల్లే యజమానుల రాక్షసానందం, ఏకపక్ష వైఖరి హద్దులు దాటుతోందని వినియోగదారుల హక్కుల సంఘాలు మండిపడుతున్నాయి. ఐటీ ఉద్యోగులు తమ జీతంలో దాదాపు 40 శాతం కేవలం అద్దెలకే వెచ్చించాల్సి వస్తోందని, దీనివల్ల పొదుపు చేసుకునే అవకాశమే లేకుండా పోతోందని ఆందోళన చెందుతున్నారు. పెరుగుతున్న అద్దెలు, అన్యాయమైన సెక్యూరిటీ డిపాజిట్ల ధోరణిని అరికట్టేందుకు ఐటీ కారిడార్లలో టెనెన్సీ యాక్ట్‌ను కఠినంగా అమలు చేయాలని, యజమానులు ఏకపక్షంగా అద్దెలు పెంచకుండా గరిష్ఠ పరిమితి విధించాలని ఐటీ సంఘాలు ప్రభుత్వాన్ని కోరుతున్నాయి.

బీఆర్ఎస్ కార్యకర్తలపై అక్రమ కేసులు పెడితే చూస్తూ ఊరుకోం

మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్

కోహెడ : కోహెడ మండలం, ధర్మసాగర్‌పల్లి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజాపాలన పేరుతో రాజకీయ కక్ష సాధింపులకు పాల్పడటం సిగ్గుచేటని, ప్రతిపక్ష బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను లక్ష్యంగా చేసుకుని కేసులతో వేధించడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ విమర్శించారు.కోహెడ మండలం ధర్మసాగర్‌పల్లి గ్రామంలో కేసులతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను ఆయన పరామర్శించి, పార్టీ వారికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా సతీష్ కుమార్ మాట్లాడుతూ. ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాల్సిన కాంగ్రెస్ నాయకులు ప్రతిపక్ష కార్యకర్తలను కేసులతో భయపెట్టాలని చూడటం వారి రాజకీయ దిగజారుడుతనానికి నిదర్శనమని అన్నారు. కేసులు పెట్టినంత మాత్రాన బీఆర్ఎస్ కార్యకర్తలు వెనక్కి తగ్గరని, ఉద్యమాల నుంచి పుట్టిన బీఆర్ఎస్ పార్టీని బెదిరింపులతో అణచివేయడం ఎవరి వల్లా కాదని స్పష్టం చేశారు.అధికారం శాశ్వతం కాదు ప్రజాసేవే అసలైన బాధ్యత. ప్రజలు ఇచ్చిన అధికారాన్ని రాజకీయ కక్షలు తీర్చుకోవడానికి ఉపయోగించకూడదని హితవు పలికారు. ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై దృష్టి పెట్టకుండా ప్రతిపక్ష నాయకులు, కార్యకర్తలను వేధించడమే పనిగా పెట్టుకోవడం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాన్ని బయటపెడుతోందని విమర్శించారు.గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ప్రతిపక్ష నాయకులు, కార్యకర్తలను రాజకీయ కక్షతో వేధించే విధంగా వ్యవహరించలేదని పేర్కొన్న ఆయన, ప్రస్తుతం కాంగ్రెస్ పాలనలో ఇలాంటి ఘటనలు చోటుచేసుకోవడం ఆందోళనకరమని అన్నారు. అవసరమైతే హైకోర్టును ఆశ్రయిస్తాం:బీఆర్ఎస్ కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి భయపెట్టాలని చూస్తే చూస్తూ ఊరుకోం ప్రతి కార్యకర్త వెనుక పార్టీ అండగా ఉంటుంది. బాధితులకు, వారి కుటుంబ సభ్యులకు అండగా నిలుస్తాం. అవసరమైతే హైకోర్టును ఆశ్రయించి న్యాయపోరాటం చేస్తాం. సంబంధిత కేసులు చట్టబద్ధంగా కొట్టివేయబడే వరకు మా పోరాటం కొనసాగుతుంది. కార్యకర్తలకు న్యాయం జరిగే వరకు వెనక్కి తగ్గే ప్రసక్తే లేదు అని సతీష్ కుమార్ స్పష్టం చేశారు.బంధువుల ద్వారా పాలన సాగించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధం:మండలాల వారీగా బంధువులను ముందుంచి, వారి ద్వారానే ప్రభుత్వ పనులు చేయించే విధానం రాజుల కాలం నాటి పాలనను తలపిస్తోందని సతీష్ కుమార్ విమర్శించారు. ప్రజాస్వామ్యంలో ప్రజాప్రతినిధులు ప్రజలకు అందుబాటులో ఉండి, నేరుగా ప్రజా సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత ఉందని అన్నారు. అధికారులను, ప్రజలను పక్కనపెట్టి బంధువుల ద్వారా పాలన సాగించాలనుకోవడం సరైన విధానం కాదని పేర్కొన్నారు.

వనపర్తి సర్కిల్ కార్యాలయంలో నూతనంగా అదనపు గదిని ప్రారంభించిన జిల్లా ఎస్పీ డి,సునిత రెడ్డి

పోలీసు శాఖలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం

ప్రజలకు మరింత వేగవంతమైన, నాణ్యమైన సేవలు అందించడమే లక్ష్యంపోలీసు అధికారులు, సిబ్బందికి మెరుగైన పని వాతావరణాన్ని కల్పించి, విధుల నిర్వహణను మరింత సమర్థవంతంగా చేయడమే లక్ష్యమని జిల్లా ఎస్పీ శ్రీమతి డి,సునిత రెడ్డి, ఐపీఎస్., అన్నారు.పోలీసు కార్యాలయాల్లో మౌలిక వసతులను బలోపేతం చేయడం ద్వారా పరిపాలనా సామర్థ్యం పెరిగి, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించగలమని ఆమె పేర్కొన్నారు. వనపర్తి సర్కిల్ కార్యాలయంలో నూతనంగా నిర్మించిన అదనపు గదిని బుధవారం జిల్లా ఎస్పీ డి,సునిత రెడ్డి, ఐపీఎస్., ప్రారంభించారు. సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయ విధులను సౌకర్యవంతంగా నిర్వహించేందుకు ఈ గదిని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ కార్యాలయాన్ని పరిశీలించి, సిబ్బందికి అందుబాటులో ఉన్న సదుపాయాలపై వివరాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. కార్యాలయ మౌలిక సదుపాయాలను సమర్థవంతంగా వినియోగించుకుని ప్రజలకు వేగవంతమైన, నాణ్యమైన పోలీసు సేవలను అందించాలని సూచించారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణతో పాటు పరిపాలనా సామర్థ్యాన్ని పెంపొందించేందుకు అధికారులు, సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని ఆమె కోరారు. విధుల నిర్వహణలో సమన్వయం, క్రమశిక్షణ, బాధ్యతాయుతమైన సేవాభావం అత్యంత ముఖ్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో వనపర్తి డీఎస్పీ గిరిబాబు, వనపర్తి సీఐ సుగంధరత్నం, వనపర్తి సీఐ సుగంధ రత్నం, కొత్తకోట సీఐ రమేష్, ఆత్మకూరు సీఐ శివకుమార్, స్పెషల్ బ్రాంచ్ సీఐ నరేష్, వనపర్తి జిల్లా ఎస్సైలు మరియు తదితరులు పాల్గొన్నారు.

శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు..

144 సి ఆర్ పి సి సెక్షన్ అమలు..

చాగలమర్రి ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికల నామినేషన్ల సందర్భంగా, నామినేషన్ల ప్రక్రియ ప్రశాంతంగా జరగడానికి చాగలమర్రి మండలంలో 144 ఓల్డ్ సి ఆర్ పి సి సెక్షన్ తోపాటు 163 బి ఎన్ ఎస్ ఎస్ అమలులో ఉంటుందని ఎస్సై నాగేంద్రప్రసాద్ బుధవారం తెలిపారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయం చుట్టూ 200 మీటర్ల పరిధిలో ఐదుగురికి మించి గుంపుగా చేరడం కానీ, అనుమతులు లేకుండా ర్యాలీ నిర్వహించడం, కర్రలు ఇతర ఆయుధాలు తీసుకువెళ్లడం నిషేధించడం అయిందన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద తమ ఓటు హక్కును ఓటరు వినియోగించుకునేందుకు సహకరించాలని కోరారు.

అన్న సమారాధన కార్యక్రమానికి కంబాల రూ.25 వేల విరాళం

గోకవరం : గోకవరం మండలం కామరాజుపేట దుళ్ల వీధిలో దేవీ నవరాత్రి మహోత్సవాలు ముగింపు సందర్భంగా నిర్వహించనున్న, అన్న సమారాధన కార్యక్రమానికి విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జగ్గంపేట నియోజకవర్గం బీఎల్ఏ-1 కంబాల శ్రీనివాసరావు రూ.25 వేల విరాళం అందించారు. కామరాజుపేటకు చెందిన యువత దేవీ నవరాత్రి మహోత్సవాలు పురస్కరించుకొని, ఆలయం వద్ద భక్తులకు అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమానికి సహకారం అందించాలని కోరుతూ గోకవరం?తంటికొండ రోడ్డులోని సీఎండీ కార్యాలయంలో కంబాల శ్రీనివాసరావును యువత కోరారు. స్పందించిన కంబాల శ్రీనివాసరావు అన్న సమారాధనకు గాను రూ.25 వేల విరాళాన్ని ఆన్‌లైన్ ద్వారా వారికి అందజేశారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ పండుగలు, ఆధ్యాత్మిక కార్యక్రమాల సందర్భంగా భక్తులకు అన్నదానం చేయడం గొప్ప సేవాభావానికి నిదర్శనమని, ఇటువంటి కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను, సేవా స్ఫూర్తిని పెంపొందిస్తాయని పేర్కొన్నారు.

12 లక్షల ఎకరాల్లో పంట నష్టం

మెదక్ : రోమ్ నగరం తగలబడిపోతుంటే ఫిడేల్ వాయించినట్టు ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ కరువు పరిస్థితుల్లో ప్రజలను ఆదుకోవడంలో పూర్తిగా విఫలమైపోయాడని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు అన్నారు.గజ్వేల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరీశ్ రావు మాట్లాడుతూ.. ఇది కాలం తెచ్చిన కరువు కాదని మేం గతంలో కూడా చాలాసార్లు చెప్పామన్నారు.. ..10 నెలల క్రితమే ఎల్‌నినో వస్తుందని కరువు పరిస్థితులు ఏర్పడుతాయని, ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ అధికారులు ప్రభుత్వాలను హెచ్చరించారు. కానీ మన రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దు నిద్రపోయి ముందస్తు చర్యలు తీసుకోకపోవడం వల్ల రాష్ట్రవ్యాప్తంగా ఇవాళ దాదాపు 12 లక్షల ఎకరాల్లో పంట ఎండిపోతుంది.. పత్తి లాంటి పంట కనీసం దిగుబడి కాదు.. పెట్టిన పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి లేదన్నారు.పత్తి దిగుబడి బాగా తగ్గిపోయి ఎకరాకు 2-3 క్వింటాళ్లు కూడా రానట్వంటి పరిస్థితి ఉన్నది. పత్తి దిగుబడి బాగా తగ్గిపోయిందన్నారు హరీశ్ రావు.. 10-12 లక్షల ఎకరాల్లో పంటలు బాగా ఎండిపోతున్నాయి. ఇప్పటికే అనేక జిల్లాల్లో ప్రజలు తాగునీటికి, సాగునీటికి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.. పక్క రాష్ట్రాలు ఇప్పటికే కరువు మండలాలు ప్రకటించాయి. ఈ దేశంలో కొన్ని రాష్ట్రాలు తక్షణ ఆర్థిక సాయాన్ని ప్రకటించి రైతాంగానికి అందిస్తున్నాయి.



సిల్వర్ జూబ్లీ దిశగా...

తెలుగు చలనచిత్ర పరిశ్రమలో సిల్వర్ జూబ్లీ దిశగా ప్రయాణం కొనసాగిస్తున్నారు హీరో ప్రభాస్. 'ఈశ్వర్' (2002) సినిమాతో మొదలైన ప్రభాస్ సిల్వర్ స్క్రీన్ జర్నీ 24 ఏళ్లుగా బాక్సాఫీస్ వద్ద కొత్త రికార్డులు క్రియేట్ చేస్తూ సక్సెస్‌ఫుల్‌గా కొనసాగుతోన్న విషయం తెలిసిందే. ఆయన నటించిన తొలి చిత్రం 'ఈశ్వర్' 2002 నవంబరు 11న విడుదలై, హిట్‌గా నిలిచింది. ఈ లెక్కన నవంబరులో తన కెరీర్‌లో 25 ఏళ్ల మైల్‌స్టోన్‌లోకి (సిల్వర్ జూబ్లీ) అడుగుపెడుతున్న ప్రభాస్... వరుస భారీ పాన్ ఇండియా మూవీస్‌తో బిజీ బిజీగా దూసుకెళుతుండటం విశేషం. పాన్ ఇండియా స్టార్‌డమ్ దాటేసి, గ్లోబల్ స్థాయిలో ఫ్యాన్ బేస్ సంపాదించుకున్న ప్రభాస్ పుట్టినరోజు నేడు (అక్టోబరు 23). 'బాహుబలి' (2015) సినిమాతో మొదలైన ప్రభాస్ పాన్ ఇండియా జర్నీ దిగ్విజయంగా కొనసాగుతోంది. ప్రభాస్ సినిమాలు బాలీవుడ్ స్టార్స్‌తో పోటీ పడేంతగా ఉత్తరాదిలోనూ వసూళ్లు సాధిస్తున్నాయి. 'బాహుబలి 2, కల్కి 2898 ఏడీ' సినిమాలతో రూ. వెయ్యి కోట్ల గ్రాస్ కలెక్షన్స్ రెండు సార్లు సాధించిన ఏకైక స్టార్ ప్రభాస్. ఓవర్‌సీస్ మార్కెట్‌లో పది మిలియన్లకు పైగా వసూళ్లను సాధించిన తొలి హీరోగా రికార్డ్ సాధించారు. ఇక కెరీర్‌లో 25 ఏళ్ల మైల్‌స్టోన్‌ని టచ్ చేయనున్న ప్రభాస్ హీరోగా దూసుకెళుతున్నారు. ఇందుకు నిదర్శనం ఈ హీరో డైరీలో ప్రస్తుతం నాలుగు సినిమాలు ఉండటమే. సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో 'స్పిరిట్', హను రాఘవపూడి దర్శకత్వంలో 'ఫౌజీ', నాగ్ అశ్విన్ డైరెక్షన్‌లో 'కల్కి 2', ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో 'సలార్ 2' వంటి భారీ సినిమాలతో ప్రభాస్ ఫుల్ బిజీగా ఉన్నారు.

స్త్రీల రాజ్యమేలుతున్న పెన్నురు గడ్డపై పవర్ వార్.. కీర్తి సురేష్ 'అక్క' ట్రైలర్ అదుర్స్!



ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్ తెరకెక్కించిన క్రైమ్ డ్రామా సిరీస్ 'అక్క' ట్రైలర్‌ను మేకర్స్ విడుదల చేశారు. నేషనల్ అవార్డు గ్రహీత కీర్తి సురేష్, టాలెంటెడ్ నటి రాధికా ఆప్టే ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ సిరీస్‌పై ప్రేక్షకుల్లో ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. వైఆర్ఎఫ్ ఎంటర్‌టైన్‌మెంట్ ९=ఖీ జుత్వతీఖఅఎవత్) నిర్మించిన ఈ సిరీస్‌కు ధర్మరాజ్ శెట్టి రచన, దర్శకత్వం వహించారు. పూర్తిగా మహిళల చేతుల్లో సాగే ఒక విభిన్న రాజ్యాన్ని, వారి మధ్య జరిగే పవర్ పాలిటిక్స్‌ను ఈ సిరీస్‌లో ఆవిష్కరించనున్నారు. అక్టోబర్ 30 నుంచి ఈ సిరీస్ నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ కానుంది. ట్రైలర్ చూస్తుంటే.. పెన్నురు అనే కల్పిత రాజ్యంలో గత 800 ఏళ్లుగా కేవలం మహిళలదే పూర్తి ఆధిపత్యం. ఇక్కడ కుటుంబాలు, వ్యాపారాలు అన్నీ మహిళల కంట్రోల్‌లోనే ఉంటాయి. కుటుంబంలో అత్యున్నత అధికారం చెలాయించే మహిళను 'అక్క' అని పిలుస్తారు. ప్రేమకు, పెళ్లికి సంబంధించి ఈ సమాజం కొన్ని ప్రత్యేకమైన నిబంధనలను పాటిస్తుంది. అయితే, రుద్ర (రాధికా ఆప్టే) రాకతో ఈ వ్యవస్థలో ఒక్కసారిగా మార్పులు చోటు చేసుకుంటాయి. రుద్ర అంచనాలు, ఆమె ఆశయాలు భవాని (కీర్తి సురేష్)తో తీవ్ర ఘర్షణకు దారితీస్తాయి. ఈ ఇద్దరు బలమైన మహిళల మధ్య జరిగే ఆధిపత్య పోరు, వంశాచారాన్ని కాపాడుకునే ప్రయత్నం వంటి అంశాల చుట్టూ ఈ కథ తిరుగుతుంది. ఈ చిత్రంలో తన్వి అజ్మి, మహేష్ మంజ్రేకర్, అన్నమన్ పుష్కర్, మోనికా పన్వార్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. నెట్‌ఫ్లిక్స్, వైఆర్ఎఫ్ ఎంటర్‌టైన్‌మెంట్ కాంబినేషన్‌లో వస్తున్న ఈ క్రైమ్ డ్రామా అక్టోబర్ 30న ప్రేక్షకుల ముందుకు రానుంది.

321' కుటుంబ సమేతంగా చూడదగ్గ చిత్రం



బ్రహ్మ ఆర్ట్ క్రియేషన్స్ బ్యానర్ మీద శాంతి కుమార్ చిలుముల, రామానుజ రెడ్డి వంగపాటి నిర్మాణంలో శాంతి కుమార్ చిలుముల తెరకెక్కించిన చిత్రం '321'. ఉప శీర్షిక లవ్ మ్యారేజ్ వర్సెస్ అరెంజ్డ్. ఈ సినిమాలో మోహిత్, లావణ్య జంటగా నటించారు. ఈ చిత్రాన్ని అక్టోబర్ 23న విడుదల చేయబోతోన్నారు.. ఈ క్రమంలో బుధవారం నాడు చిత్రాన్ని ప్రత్యేకంగా ప్రదర్శించారు. అనంతరం చిత్రయూనిట్ మీడియాతో ముచ్చటించింది. ఈ కార్యక్రమంలో.. దర్శక, నిర్మాత శాంతి కుమార్ మాట్లాడుతూ .. 'నాకు ఈ జర్నీలో తోడుగా నిలిచిన మోహన్ గారు, మయూర్ పట్నాల, మర్రి రాజశేఖర్ రెడ్డి గారికి థాంక్స్. ఐటీ అనేది నా ప్రొఫెషన్, ఆర్ట్స్ అనేది నా ప్యాషన్. ఈ చిత్రంలోని ఆర్టిస్టులంతా కూడా అద్భుతంగా నటించారు. మాధవి గారి సహకారం ఎప్పటికీ మర్చిపోలేం. ఆమె ఇచ్చిన రిఫరెన్సులతోనే ఎంతో మంది ఆర్టిస్టుల్ని ఈ చిత్రంలో తీసుకున్నాం. కాల్విన్ జాయ్ మ్యూజిక్ బాగా వచ్చింది. మౌన శ్రీ గారు పాటలు రాయడమే కాకుండా ఈ సినిమాలో మంచి పాత్రను పోషించారు. మా సినిమా అద్భుతంగా వచ్చింది. కుటుంబ సమేతంగా చూసేలా మా చిత్రం ఉంటుంది. అక్టోబర్ 23న మా మూవీ రాబోతోంది. అందరూ చూసి సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నాను' అని అన్నారు.

నిర్మాత రామానుజ రెడ్డి మాట్లాడుతూ .. "నేను ఇండస్ట్రీలో చాలా మంది వద్ద అసిస్టెంట్ కెమెరామెన్‌గా పని చేశాను. శాంతి కుమార్ గారితో నాకు ఎన్నో ఏళ్ల నుంచి అనుబంధం ఉంది. ఈ మూవీతోనే నేను నిర్మాతగా పరిచయం కాబోతోన్నాను. ఈ సినిమా బాగుంటుంది. ఈ చిత్రాన్ని కచ్చితంగా అందరూ ఎంజాయ్ చేస్తారు' అని అన్నారు.

పబ్లిసిటీ డిజైనర్ వివా రెడ్డి మాట్లాడుతూ .. "321' టైటిల్, ఆ డిజైనింగ్‌లోనే కథ అంతా ఉంది. మూడు ముళ్లు, ఇద్దరు మనుషులు, ఒక జీవితం అని అర్థం వచ్చేలా డిజైన్ చేశాం. బ్రహ్మ ఆర్ట్ క్రియేషన్‌లోగోని శాంతి కుమార్ గారు దగ్గరుండి డిజైన్ చేయించుకున్నారు. నాకు ఈ అవకాశం ఇచ్చిన శాంతి కుమార్ గారికి థాంక్స్' అని అన్నారు.



ఘనంగా డీఆర్ఆర్ ప్రొడక్షన్స్ తొలి చిత్రం ప్రారంభం

హైదరాబాద్: డీఆర్ఆర్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై తెరకెక్కనున్న తొలి చిత్రం 'ప్రొడక్షన్ నంబర్ 1' దసరా పర్వదినాన్ని పురస్కరించుకుని పూజా కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభమైంది. డాక్టర్ దామోదర్ నేరేళ్ల తన డ్రీమ్ ప్రాజెక్టుగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. శశాంక్ దువ్వూరు ఈ సినిమాతో దర్శకుడిగా పరిచయమవుతున్నారు. రవి శివతేజ,భాస్కర్ పరమాత్ముని, సుబ్రహ్మణ్యం అల ప్రధాన పాత్ర ల్లో నటిస్తుండగా, నేహా పఠాన్ కథానాయికగా కనిపించనున్నారు. స్నేహం, ప్రేమ, కుటుంబ అనుబంధాలతో పాటు సైన్స్ ఫిక్షన్ అంశాలను మేళవిస్తూ విభిన్నమైన కథాంశంతో ఈ చిత్రాన్ని రూపొందించేందుకు చిత్ర బృందం సిద్ధమవుతోంది.

డ్రీమ్ ప్రాజెక్టుగా సినిమా నిర్మాణం

ఇండియన్ అమెరికన్ మెడికల్ అసోసియేషన్ (ఐఏఎంఏ) వ్యవస్థాపకులు, సీఈఓ డాక్టర్ దామోదర్ నేరేళ్ల వైద్య రంగంలో విశేష సేవలందిస్తున్నారు. గత 26 ఏళ్లుగా యూకే, అమెరికాలో వైద్య వృత్తిలో కొనసాగుతున్న ఆయనకు సినిమాలపై చిన్నప్పటి నుంచే ప్రత్యేక ఆసక్తి ఉంది. మారుమూల గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తూ సేవా కార్యక్రమాల్లోనూ చురుకుగా పాల్గొంటున్నారు. తన సినిమా ప్రయాణం గురించి నిర్మాత డాక్టర్ దామోదర్ నేరేళ్ల మాట్లాడుతూ.. చిన్నతనం నుంచే సినిమాలంటే ఎంతో ఇష్టమని తెలిపారు. మెగాస్టార్ చిరంజీవి నటించిన 'ఖైదీ' సినిమా చూడటానికి పాఠశాలకు వెళ్లకుండా వరంగల్ వెళ్లిన రోజులు కూడా ఉన్నాయని గుర్తుచేసుకున్నారు. ఇన్నాళ్లుగా తనలో ఉన్న సినిమా కలను నిజం చేసుకునే దిశగా అడుగులు వేస్తున్నానని, తన డ్రీమ్ ప్రాజెక్టు దసరా రోజున ప్రారంభం కావడం ఎంతో ఆనందంగా ఉందని చెప్పారు. దర్శకుడు శశాంక్ దువ్వూరు చెప్పిన కథ తనకు ఎంతగానో నచ్చిందని, ప్రేమ, స్నేహం, కుటుంబ విలువలతో పాటు మంచి సందేశాన్ని అందించే అంశాలు ఇందులో ఉన్నాయని వివరించారు. దర్శకుడిగా శశాంక్‌కు ఇది తొలి చిత్రమైనప్పటికీ, ఆయన ప్రతిభపై, కథపై పూర్తి నమ్మకం ఉందని పేర్కొన్నారు.

వినోదంతో పాటు బలమైన కాన్సెప్ట్

దర్శకుడు శశాంక్ దువ్వూరు మాట్లాడుతూ.. గతంలో రష్మిక మందన్న నటించిన 'ది గర్ల్‌ఫ్రెండ్' చిత్రానికి అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేశానని తెలిపారు. 'ఉల్టా' అనే షార్ట్‌ఫిలింను కూడా రూపొందించినట్లు వెల్లడించారు. ఇప్పుడు దర్శకుడిగా తన తొలి చిత్రాన్ని తెరకెక్కిస్తుండటం సంతోషంగా ఉందన్నారు. పైకి లైట్‌హార్టెడ్ ఎంటర్‌టైనర్‌లా కనిపించినప్పటికీ, ఈ సినిమాలో బలమైన కాన్సెప్ట్ ఉంటుందని చెప్పారు. ముగ్గురు యువకుల చుట్టూ తిరిగే కథలో వినోదంతో పాటు విభిన్నమైన అంశాలను ఆసక్తికరంగా ఆవిష్కరించనున్నట్లు వివరించారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s SAI KRISHNA PUBLICATIONS, Owned by M/s SAI KRISHNA PUBLICATIONS, Printed at – Sree Seshasai Enterprises, Plot No.98/1, Co-operative Industrial Estate, IDA Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana. Published at H.No.3-5-182, Kotagally, Ushaprasad Multiplex back side, Nizambad District-503001, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2010/35558 Phone No. 9440231967